


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 19-03-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 163 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# గెలిచి తీరుతాం

**ఎవరి ధీమా వారిది**
**గెలుపు గుర్రాలపైనే గురి**
**ఎన్నికల ప్రచారంలో పరస్పర ఆరోపణలు**



రాయదుర్గం (అనంతపురం): ప్రజల ఉత్సాహం చూస్తుంటే మరో నెల రోజుల్లో అధికారం చేపట్టగలమనిపిస్తోందని వైకాపా అధ్యక్షుడు జగన్ అన్నారు. ఐదేళ్లపాటు మోసం చేసిన చంద్రబాబు

- అధికారం చేపట్టబోతున్నాం..!
- ప్రజల ఉత్సాహం చూస్తోంటే ఆ ధీమా కలుగుతోంది
- బాబు వస్తే జాబిస్తామన్నారు.. ఏదీ?
- ఊదరగొట్టే ఊకదంపుడు హామీలతో బాబు జిమ్మిక్కులు
- అన్ని వర్గాల ప్రజల సమస్యలు తీరుస్తా
- రాయదుర్గం ఎన్నికల ప్రచారంలో జగన్

ప్రజల భవిష్యత్తుకు ఎలా భరోసానిస్తామంటున్నారని మండిపడ్డారు. రాయదుర్గంలో నిర్వహించిన రోడ్‌షోలో జగన్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశాక డ్వాక్రా, రైతు, చేనేత కార్మికుల రుణాలను మాఫీ చేస్తామన్నారు. బెల్టు షాపులను రద్దు చేస్తామని చెప్పారు. రూ.2కే 20 లీటర్ల మంచినీళ్లు వంటి పథకాలపై మొదటి సంతకం చేశారు. ఐదేళ్ల తర్వాత ఇప్పుడు ప్రశ్నిస్తున్నా.. ఇందులో ఏ ఒక్కటైనా అమలైందా? ప్రజల భవిష్యత్తు గురించి ఆలోచించేవారే అయితే ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టి ప్రత్యేక ప్యాకేజీలతో మోసం చేస్తారా? కమీషన్లకు కక్కుర్తిపడి పోలవరం ప్రాజెక్టును కేంద్రం తరువాయి 2లో..



ఒంగోలు: కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే ఎన్నికల్లో గెలుపుపై తనకు ఏమాత్రం అనుమానం లేదని.. కచ్చితంగా తెదేపానే ఘనవిజయం సాధిస్తుందని ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు

- అనుమానం లేదు.. తెదేపాదే విజయం
- వెనుకబడిన వర్గాలే తెదేపాకు కంచుకోట
- కార్యకర్తల్లో వెల్లివిరుస్తున్న ఆనందోత్సాహాలు
- వివేకా హత్యను ఎందుకు దాస్తున్నారు?
- నమ్మక ద్రోహులను ఒంగోలు గిత్తల్లా కుమ్మేయాలి
- ఒంగోలు ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబు

ధీమా వ్యక్తం చేశారు. ప్రజలంతా తెదేపాకు సానుకూలంగా ఉన్నారని చెప్పారు. తెదేపాను మరింత శక్తివంతమైన పార్టీగా తయారు చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. తనకు సమర్ధవంతమైన సైన్యం ఉందని అలెగ్జాండర్ చెప్పేవారని.. తెదేపాకు కూడా 65 లక్షల పసుపు సైన్యం ఉందన్నారు. డ్వాక్రా సంఘాల్లో కోటి మంది చెల్లెమ్మలు తనకు ఉన్నారని.. ఏ నాయకుడికీ ఇంతమంది చెల్లెమ్మలు ఉండరని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

ఒంగోలులో నిర్వహించిన తెదేపా ఎన్నికల ప్రచార సన్నాహక సభలో ఆయన మాట్లాడారు. వెనుకబడిన వర్గాలు తరువాయి 2లో..



## పర్రికర్ మృతికి పలువురి సంతాపం

- ముఖ్యమంత్రి మనోహర్ పర్రికర్ మృతికి సంతాపం తెలిపిన మంత్రివర్గం
- మంత్రివర్గం రెండు నిమిషాల సేపు మౌనం
- మొదలైన పారికర్ అంతిమయాత్ర
- ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం

ముఖ్యమంత్రి మనోహర్ పర్రికర్ మృతికి గోవా లోని పణజీలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రి వర్గ సమావేశం సంతాపాన్ని వ్యక్తం చేసింది.

కీర్తి శేషులు మనోహర్ పర్రికర్ జ్ఞాపకార్థం మంత్రివర్గం రెండు నిమిషాల సేపు మౌనాన్ని పాటించింది. వార్త 6వ పేజీలో..



## అత్యధికంగా ఓటర్ల నమోదు

**కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె. భాస్కర్**



విశాఖపట్నం: నూతన ఓటర్లు అత్యధికంగా విశాఖ జిల్లాలోనే నమోదైనట్లు కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె భాస్కర్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ జనవరి 11న ప్రచురించిన తుది ఓటర్ల జాబితాకు అదనంగా 1,81,189 మంది నూతన ఓటర్లు నమోదయ్యారని ఆయన తెలిపారు. ప్రస్తుతానికి జిల్లావ్యాప్తంగా 34,61,217 మంది ఓటర్లుగా నమోదయ్యారు అన్నారు. పెండింగ్లో మరో 90 వేల దరఖాస్తులు ఉన్నాయని వాటిని వారం రోజుల్లో పరిష్కరించి ఈనెల 25 వ తేదీ కల్లా సప్లిమెంటరీ ఓటర్ల జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. స్టాట్యుటరీ పీరియడ్ 7 రోజులు లేని కారణంగా 15వ తేదీ దాటిన తర్వాత అందిన ఓటరు నమోదు దరఖాస్తులను పరిగణలోకి తీసుకోవాలని ఆయన తెలిపారు. 70 వేల వరకు ఫార్మ్-7 లు తరువాయి 2లో..

## 21, 23, 24 తేదీలలో నామినేషన్లు స్వీకరించం

- నామినేషన్ల కేంద్రాలవద్ద భారీ బందోబస్తు
- వివరాలు లేకుంటే నామినేషన్ తిరస్కరిస్తా
- విద్యార్థులను ఎన్నికల ప్రచారానికి వాడుకోవద్దు
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి రజత్ కుమార్



హైదరాబాద్ : తెలంగాణలోని అన్ని లోక్‌సభ నియోజకవర్గాల కేంద్రాల్లో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి రజత్ కుమార్ తెలిపారు. ఈ నెల 25వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తామని చెప్పారు. అయితే భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 21వ తేదీ (హోళీ), 23 (నాలుగో శనివారం), 24 (ఆదివారం)వ తేదీన సెలవులు కాబట్టి.. ఆ రోజుల్లో నామినేషన్లను స్వీకరించమని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తామని తేల్చిచెప్పారు. సమస్యాత్మక నియోజకవర్గాల్లో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. నామినేషన్ల దాఖలు కేంద్రాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. అధికారుల అనుమతితోనే ఫ్లెక్సీలు, బ్యానర్ల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నామినేషన్ తరువాయి 2లో..

## ఎన్‌టిఆర్ హెల్త్ 'వర్సిటీ మహిళా క్రీడా పోటీలు

ఆశ్రమ్ మరియు కామినేనికి సంయుక్తంగా ఓవరల్ ఛాంపియన్‌షిప్ వార్త 8వ పేజీలో..







## టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీల మధ్యే పోటీ

హైదరాబాద్: ఎన్నికలు సమీపిస్తుండటంతో టీఆర్ఎస్ లో వలసలు జోరందుకుంటున్నాయి. తాజాగా టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సమక్షంలో పలువురు కాంగ్రెస్ నేతలు పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ నాయకత్వంపై విశ్వాసం లేకనే పార్టీ మారుతున్నారని అన్నారు. కాంగ్రెస్ చిల్లర విమర్శలు మాని ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. గతంలో తమ పార్టీ నుంచి చాలా మందిని కాంగ్రెస్‌లో చేర్చుకున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. జరుగుతున్న పరిణామాలపై ప్రజలే తీర్పు ఇస్తారని పేర్కొన్నారు. ఏపీలో టీడీపీ, వైసీపీ, జనసేన మధ్యే పోటీ తప్ప జాతీయ పార్టీలకు స్థానం లేదన్నారు.



# దొరబాబు చేసిన త్యాగం - తోటవాణికి దక్కిన యోగం

## జగన్ ముఖ్యమంత్రి కావడమే లక్ష్యం



పెద్దాపురం : జగన్ ముఖ్యమంత్రి కావాడమే పెద్దాపురం వైయస్ఆర్‌సీపీ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు ప్రస్తుతం పెద్దాపురం నుండి వైయస్ఆర్‌సీపీ తరపున పోటీ చేస్తున్న కాకినాడ పార్లమెంటు సభ్యులు తోట నరసింహం భార్య తోట వాణీలు ప్రకటించారు. సోమవారం ఉదయం 11 గంటలకు స్థానిక వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో కోఆర్డినేటర్ దొరబాబు నియోజకవర్గ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమావేశానికి భారీగా తరలివచ్చిన కార్యకర్తలు దొరబాబుకి సీటు ఇవ్వకపోవడంపై తీవ్ర ఆగ్రహం, అసంతృప్తిని వ్యక్తం చేశారు. అయితే కొంతమంది సీనియర్ కార్యకర్తలు మాట్లాడుతూ జగన్ పార్టీ టికెట్టు ఎవరికి ఇచ్చిన, జగన్ ముఖ్యమంత్రి కావడమే మా ధ్యేయమని, అందుకు కార్యకర్తలు, అభిమానులు ఇంతవరకు దొరబాబు వెంటే ఉన్నామని, ఇక ముందు కూడ దొరబాబుతో నడుస్తామని సభా యావత్తు ఏకగ్రీవంగా సభాముఖంగా ప్రకటించారు.

ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ దొరబాబు మాట్లాడుతూ, నాకు జగన్ ఆశయాలు నచ్చి, ప్రజల సేవ చేయాలని, పార్టీలో చేరానని, అయితే నాకు పెద్దాపురం ఎమ్మెల్యేగా గెలవాలన్న కోరిక బలంగా వున్నదని అన్నారు. అయితే పార్టీ అధినాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా చూడాలన్న కార్యకర్తలు, అభిమానులు నా అభీష్టం మేరకు అధిష్టానం ప్రకటించిన పెద్దాపురం టిక్కెట్ తోట వాణికి సాదరంగా సమావేశానికి ఆహ్వానిస్తున్నానని, దీనికి కార్యకర్తలు తమ అభిప్రాయాలను తెలపాలని దొరబాబు కోరారు. ఈ నేపథ్యంలో కార్యకర్తలు యావన్మంది దొరబాబు నిర్ణయమే మా నిర్ణయమని, ఆయన అడుగు జాడడలలోనే నడుస్తామని ఏకగ్రీవంగా ప్రకటించారు. తరువాత పెద్దాపురం వైయస్ఆర్‌సీపీ టిక్కెట్టుపై పోటీ చేస్తున్న తోట వాణిని సభకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాణి దొరబాబుకి ప్రప్రథమంగా క్షమాపణలు చెప్పారు. వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలు ఏకమై జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. కార్యకర్తలకు పెద్దాపురం వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వాణి తెలిపారు. కార్యకర్తల కోరిక మేరకు పెద్దాపురం వైయస్ఆర్‌సీపీ కార్యాలయంతో పాటు, ఎంతో ఖరీదైన ప్రచార సామగ్రిని, వాహనాలను వాణి ప్రచారానికి దొరబాబు అందుబాటులో పెట్టడం సర్వత్రా హర్షం వ్యక్తమైనది. దీంతో దొరబాబు చేసిన త్యాగం - వాణికి దక్కిన యోగంగా సభ యావత్తు సంతోషం వ్యక్తం చేసింది.

ఈ కార్యక్రమంలో తండ్రి దవులూరి సుబ్బారావు, గోలి దొరబాబు, ఉభాజాన్ మోజసీ, కర్రి వెంకట రమణ, మేడిశెట్టి వీరభద్రం, బంగారు కృష్ణ, బొబ్బరాడ సత్తిబాబు, వాసంశెట్టి గంగ, తోట సత్య, రమేష్‌రెడ్డి, విష్ణు, నేతలు హరిబాబు, పల్లాపు నివాసయాదవ్, ఆవాల లక్ష్మినారాయణ, భారీస్థాయిలో కార్యకర్తలు, అభిమానులు హాజరైనారు.



# పరుచూరిని తరిమికొట్టాలి



అనకాపల్లి : రోజుకో పార్టీ చొప్పున మారే పరుచూరి భాస్కరరావు వంటి వ్యక్తులకు తరిమికొట్టాలి కాంగ్రెస్‌పార్టీ సేవాదళ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరిబిల్లి పరి అన్నారు. స్థానిక సంతబయలులో ఉన్న ఆయన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో చేరి మూడునెలలుతిరగకుండా జనసేనలో చేరడం ఆయన అవకాశ వాద రాజకీయాలకు నిదర్శనమన్నారు. గంటా ముఖ్య అనుచరులుగా ఉంటూ ఆయన మంత్రిగా ఉన్న సమయంళో అనకాపల్లి భూములపై కన్నేసారన్నారు. తిరిగి ఇక్కడ గంటాతో సంబందం లేకుండా పోటీ చేసి గెలిచి మిగిలిన భూములను కాజేసేందుకు పన్నాగం పన్నారన్నారు. అయితే సిద్దాంతాలంటూ చెబుతున్న పవన్ కళ్యాణ్ వంటి వారు జనసేన పార్టీలోకి పరుచూరిని ఎలా తీసుకున్నారో అంతుపట్టడం లేదన్నారు. డబ్బులిస్తే టిక్కెట్లు ఖరారు చేసే సాంప్రదాయం మారాలన్నారు. అనకాపల్లి ప్రజలు పరుచూరి అవకాశ వాదాన్ని గుర్తించాలన్నారు. ఇటువంటి స్థానికేతరులను ప్రాధాన్యత ఇవ్వద్దు అని సూచించారు. తగిన సమయంలో తగిన విదంఘా ప్రజలు బుద్ది చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరీష్, రవిశంకర్, సురేష్, చదరం రాజు, పాల్గొన్నారు.

# ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



కొయ్యూరు : మంగళవారం నుండి కనబడకుండా పోయిన ఇంగువ నారాయణరావు(42) సోమవారం ఉదయం చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయి ఉన్న విషాదకర సంఘటన ఇది. మండలంలోని మంప పోలీస్‌స్టేషన్ పరిధిలో మంప గ్రామానికి చెందిన ఇంగువ నారాయణ రావుకి ఈ నెల 13న చింత పల్లి మండల చిక్కుడు బట్టి గ్రామానికి చెందిన యువతతో వివాహం కావలసి ఉండగా మృతుడు మంగళవారం ఇంటి వద్ద నుండి వెళ్లిపోయాడని మంప పోలీసులకు కుటుంబీకులు ఫిర్యాదు చేయగా ఎస్సై శ్రీనివాసరావు ఆచూకి కోసం దర్యాప్తు చేస్తుండగా సోమవారం మృతుడు మంప శివారు కొండపై ఉరివేసుకొని చనిపోయినట్లు గుర్తించిన చుట్టుపక్కల వారు కుటుంబాలకు సమాచారం ఇచ్చారు. దీనిపై మంప ఎస్సై శ్రీనివాసరావు, బృందంలో మృతున్ని గుర్తించి పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

# అవంతి యువసేన ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

భీమునిపట్నం : స్థానిక వై.సి.పి. పార్టీ కార్యాలయంలో భీమిలీ నియోజకవర్గ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు, పార్టీ లోకి చేరిన నూతన కార్యకర్తలకు కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలో వార్ వన్ సైడ్ అని భీమిలీలోనే కాకుండా విశాఖ జిల్లాలో వైసిపి విజయభేరీ మ్రోగిస్తామని, ఇందుకు గానూ కార్యకర్తలందరూ ప్రాంతాలతో సంభందం లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అంతే కాకుండా తనకు పదవులకన్నా మనుషులు, బంధాలు ముఖ్యమని వేరే వాళ్ళ పదవికి ఆశ పడే వ్యక్తిని కానని ప్రత్యర్థులను దూషించకుండా వారి బాగోగులను కూడా చూసుకొనే వ్యక్తిత్వం తనదని తనకు ఎవరితోనూ విరోధం ఉండదని చెప్పారు. అక్కరమాని విజయనిర్మల పార్టీ కి ఎంతో సేవ చేసారని ఆ సేవలకు గుర్తింపే ఈరోజున జగన్ మోహన రెడ్డి ఆమెకు విశాఖపట్నం తూర్పు నియోజక వర్గం కేటాయించారని , ఆమె నాకు సోదరితో సమానమని చెప్పారు. ఈ సందర్బంగా అక్కరమాని వెంకట్రావు మాట్లాడుతూ, మాట తప్పని నాయకుడు జగన్ అని అందుకే విజయనిర్మలకు విశాఖ తూర్పు కేటాయించారని తెలిపారు. .ఈ సంధర్భంగా పార్టీ కార్యకర్తలు అవంతి శ్రీనివాసరావు , అక్కరమాని వెంకటరావు లను పూలమాలతో సత్కరించారు. అనంతరం అవంతీ యువసేన ఆద్వర్యంలో బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, చందక బంగారునాయుడు, చిల్ల కరుణాకర రెడ్డి, అక్కరమాని. మంగరాజు, జీరు. వెంకటరెడ్డి, వాసుపల్లి కొండ.బాబు, అల్లిపిల్లి. నరసింగరావు, చెల్లూరి గౌరినాయుడు, అవంతీ యువసేన ఎస్ వంశీ,బేత. సాయి, ఆర్.ప్రభాకర్ నాయుడు, ఎన్.ప్రవీణ్, కార్తిక్,ప్రనయ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# అత్యంత వెనుకబడిన 26 కులాల ప్రతినిధులతో సమావేశం



విశాఖపట్నం : అత్యంత వెనుకబడిన 26 కులాల ప్రతినిధులతో సోమవారం సమావేశం తెలుగుదేశం పార్టీ విశాఖపట్నం జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర అత్యంత వెనుకబడిన కులాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ కాకి గోవిందరెడ్డి, రాష్ట్ర వాషర్ మెన్ ఫెడరేషన్ ఛైర్మన్ రాజమండ్రి నారాయణ ముఖ్య అతిధులుగా విచ్చేసారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో కాకి గోవిందరెడ్డి మాట్లాడుతూ 12 సంవత్సరాల భారతదేశ చరిత్రలో వెనుకబడిన కులాలకు ప్రాధాన్యతనిచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం ప్రభుత్వం అని ఈ కులాలను మరింత అభివృద్ధి చేసుకొనేందుకు ప్రతి కులానికి కార్పోరేషన్లు ఏర్పాటు చేసి క్రమశిక్షణ కలిగిన పార్టీ నాయకులను ఛైర్మన్లుగా, డైరెక్టర్లుగా నియమించడం జరిగిందని అందులో భాగంగా ఎం.బి.సి. ఛైర్మన్ గా నన్ను, శాసన మండలి సభ్యునిగా దువ్వారపు రామారావు, వాషర్ మెన్ ఫెడరేషన్ ఛైర్మన్ గా రాజమండ్రి నారాయణ, నాయిబ్రాహ్మణ డైరెక్టర్గా ముసిడిపల్లి రమణలకు ప్రాధాన్యత కల్పించారని మరికొన్ని బి.సి. కులాలకు ఛైర్మన్లను డైరెక్టర్లను నియామకం చేయడం జరిగిందని మనందరం కలిసి బి.సి. కులాలను సమన్వయపరచుకొని వారిని చైతన్యపరచి ఈ తెలుగుదేశం పార్టీ మరల అధికారంలోనికి వస్తే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగు తుందని రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయపధాన నడిపించేందుకు ప్రతి బి.సి నాయకులు సైనికునివలే కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజమండ్రి నారాయణ మాట్లాడుతూ వాషర్ మెన్లను గుర్తించి నన్ను ఛైర్మన్ గా నియమించిందని వాషర్ మెన్లను సమైక్యపరచి తెలుగుదేశం ప్రభుత్వాన్ని గెలిపించేలా వాషర్ మెన్లందరూ కలసి గెలిపించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఇమంది రమణ, మాజీ కార్పోరేటర్ వానపల్లి రవికుమార్, అత్తిలి అప్పారావు, పూతి కోటేశ్వరరావు, ముసిడిపల్లి రమణ, చిత్రాడ అప్పారావు, దేవగుప్త రమేష్, అక్కిరెడ్డి జగదీష్ పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## గెలిచి తీరుతాం..

*జగన్ ప్రచార జోరు*

పరిధి నుంచి తీసుకుంటారా? ప్రజల గురించి ఆలోచించే వారే అయితే ఆస్తులమ్ముకుంటేనే గానీ చదువుకోలేని పరిస్థితిని ఎందుకు తీసుకొచ్చారు? నారాయణ పాఠశాలలకు అనుకూలంగా ఉండేలా 6 వేల ప్రభుత్వ పాఠశాలలను ఎందుకు మూసేశారు? 2014లో రైతు రుణాలు రూ.87,600 కోట్లు ఉంటే 2018 సెప్టెంబరు కల్లా రూ.లక్షా 37 వేల కోట్లకు ఎగబాకడం రైతులకు భరోసానివ్వడమా? ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి పేజీ ఒక్కో కులానికి కేటాయించారు. చంద్రబాబు మోసం చేయడంలో పీహెచ్‌డీ చేశారు అని ధ్వజమెత్తారు. తన పాదయాత్ర 3,648 కిలోమీటర్లు సాగిందని, ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకున్నానన్నారు. అందరికీ తానున్నానంటూ జగన్ భరోసా ఇచ్చారు.

## గెలిచి తీరుతాం..

*చంద్రబాబు ఆశాభావం..*

తెదేపాకు కంచుకోట. ఆదరణ-1, ఆదరణ-2 పథకాలతో ఆయా వర్గాల ప్రజలను ఆదుకున్నాం. అన్న క్యాంటీన్లలో రూ.5లకే రుచికరమైన భోజనం అందిస్తున్నాం. సుపరిపాలనకు నాంది పలికాం. డ్వాక్రా సంఘాల్లోని కోటి మంది మహిళలకు రూ.లక్ష కోట్ల వరకు సహాయం చేశాం. ఒక్కొక్కరికీ పసుపు-కుంకుమ కింద రూ.20వేలు అందజేశాం. ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.5లక్షలు ఇస్తున్నాం. పింఛను రూ.2వేలు చేసి వృద్ధులందరికీ పెద్దకొడుకుగా ఉన్నా. అన్నదాతా సుఖీభవ కింద రైతులకు ఆర్థికసాయం చేస్తున్నాం. ప్రకాశం జిల్లాలో ఆయకట్టు కాపాడే బాధ్యత తీసుకుంటాం. గుండ్లకమ్మ, కొరిశపాడు, సాగర్ కుడికాల్వ పనులు పూర్తి చేశాం అని చంద్రబాబు వివరించారు.

వివేకా హత్యను దాచేందుకు ఎందుకు ప్రయత్నించారు?

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యను తొలుత గుండెపోటు అని చెప్పారని.. దారుణంగా హత్య చేసి కప్పిపుచ్చేందుకు వైకాపా నేతలు ప్రయత్నించారని చంద్రబాబు ఆరోపించారు. ఆస్పత్రిలోనూ అబద్ధాలు చెప్పారని.. కేసు కూడా అవసరం లేదన్నారని మండిపడ్డారు. వివేకా హత్యను దాచేందుకు ఎందుకు ప్రయత్నించారని ఆయన ప్రశ్నించారు. హత్యా రాజకీయాలు, కుట్రలు, కుతంత్రాలు వైకాపా నైజమన్నారు. హత్య జరిగాక సాక్ష్యాలు తారుమారు చేసిన వారు కూడా నేరస్థులే అని చెప్పారు. మానవత్వంలో లేని ఇలాంటి వారి వల్ల ప్రజలకు రక్షణ ఉంటుందా అని చంద్రబాబు ప్రశ్నించారు. దోషులు ఎంత పెద్దవారైనా శిక్షలు పడతాయని పోలీసులు నిరూపించాలన్నారు.

ఫెడరల్ ఫ్రంట్‌లో ఉండేది తెరాస, వైకాపా మాత్రమే

ఈ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించినవి. ఈ ఐదేళ్లలో మనం చేసిన పనులు గతంలో ఎవరూ చేయలేదు. లాలూచీ రాజకీయాలతో రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారు. హైదరాబాద్‌లో మన కార్యకర్తల డేటా దొంగిలించారు. ఫెడరల్ ఫ్రంట్‌లో ఉండేది తెరాస, వైకాపా మాత్రమే. ఈ ఫెడరల్ ఫ్రంట్ పెట్టించింది మోదీయే. 17 సీట్లతో దిల్లీలో చక్రం తిప్పుతానని కేసీఆర్ చెబుతున్నవన్నీ మాయ మాటలే. పోలవరం ఆపాలని తెలంగాణ నేతలు పిటిషన్లు వేశారు. అభివృద్ధి చేసిన నాపైనే కేసీఆర్ అభాండాలు వేస్తున్నారు. తెలంగాణలో ఆయన చేస్తున్నవి దుర్మార్గమైన రాజకీయాలు. కాంగ్రెస్, తెదేపా శాసనసభ్యులను కేసీఆర్ లాక్కుంటున్నారు

నమ్మక ద్రోహులను ఒంగోలు గిత్తల్లా కుమ్మేయాలి

ఆంధ్రా వాళ్లను ఇష్టం వచ్చినట్లు తిట్టారు. బిహార్ దోపిడీదారు ప్రశాంత్‌కిషోర్ ఇక్కడకు వచ్చి ఓట్లు తొలగించారు. కేసీఆర్‌కు ప్రతి విషయంలోనూ వంతపాడే వ్యక్తి జగన్. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే మన రాష్ట్ర కష్టాలన్నీ తీరతాయి. పోలవరానికి ఎందుకు అడ్డుపడుతున్నారని కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్నా. వైకాపాకు ఓటేస్తే మన ప్రాజెక్టులకు నీళ్లు వస్తాయా? తెలంగాణ ప్రభుత్వం మన ఆస్తిలో వాటా ఇవ్వలేదు. కేసీఆర్‌కు రాజకీయ జీవితం ఇచ్చింది మనమే. అమరావతి శంకుస్థాపనకు వచ్చిన కేసీఆర్ మనల్ని ఎగతాళి చేశారు. జగన్ శాశ్వతంగా లోటస్‌పాండ్‌లో ఉంటేనే మంచిది. నమ్మక ద్రోహులను ఒంగోలు గిత్తల్లా కుమ్మేయాలి అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

జగన్ శాశ్వతంగా ఎక్కడ ఉండాలంటే

ఎన్నికల బరిలో టీడీపీ పులి శిద్ధా రాఘవరావు ఉన్నారని.. ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఒంగోలులో టీడీపీ ఎన్నికల సన్నాహక సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఒంగోలు గిత్తల్లా నమ్మక ద్రోహుల్ని కుమ్మేయ్యాలని, ఒంగోలు పౌరుషం చూపించాలన్నారు. రాజధాని, పట్టిసీమను జగన్ అడ్డుకున్నారని, కేసీఆర్ రూ.500 కోట్లు భిక్షం వేయాలనుకున్నారని ఆరోపించారు. అమరావతి శంకుస్థాపనకు జగన్‌ను పిలిస్తే ఎగ్గొట్టారని, స్వయంగా మంత్రులతో ఆహ్వానం పంపినా రాలేదని విమర్శించారు. జగన్ ఇక్కడికి రాకపోయినా అభ్యంతరం లేదన్నారు. జగన్ శాశ్వతంగా లోటస్‌పాండ్‌లోనే ఉండాలన్నారు.

దొంగలంతా ఒక్కటి అవుతున్నారని, వాన్‌పిక్ భూముల్ని కొట్టేయడం వాళ్ల తరం కాదని చంద్రబాబు అన్నారు. అవినీతి చిహ్నం అంటే టక్కున జగన్ పేరు చెబుతారన్నారు. హార్వర్డ్ యూనివర్సిటీలో జగన్ అవినీతిని కేస్ స్టడీ కింద పెట్టారని సీఎం తెలిపారు. కాపలాదారుడు మోదీ.. దొంగల చేతికి తాళం ఇస్తున్నారన్నారు. దొంగల్ని మోదీ దగ్గరుండి విదేశాలకు పంపిస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు.

మైనార్టీలకు రక్షణ ఉండాలంటే బీజేపీని చిత్తు చిత్తుగా ఓడించాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు. జగన్, బీజేపీ, కేసీఆర్ ముగ్గురూ ఒక్కటేనని, ఏపీకి జగన్ అవసరమా? అంటూ చంద్రబాబు ప్రశ్నించారు. ఎప్పుడైనా జగన్ అసెంబ్లీకి వచ్చారా? అని నిలదీశారు. ఎవరు ఎక్కువ డబ్బులిస్తే వారికే వైసీపీ టికెట్లు కేటాయించిందని విమర్శించారు. ప్రజాసేవ, సేవాభావం లేని జగన్ పార్టీ మనకు అవసరమా? అని చంద్రబాబు ప్రశ్నించారు.

## 21, 23, 24 తేదీలలో నామినేషన్లు స్వీకరించం

పత్రంలోని ప్రతికాలంలోనూ వివరాలు నమోదు చేయాలి. వివరాలు సరిగా నమోదు చేయకపోతే నామినేషన్‌ను తిరస్కరిస్తామని స్పష్టం చేశారు. విదేశీ ఆస్తుల వివరాలను కూడా అఫిడవిట్‌లో పేర్కొనాలని సూచించారు. విద్యార్థులను ఎన్నికల ప్రచారానికి వాడుకోవద్దు. ఎన్నికలకు పూర్తి స్థాయి సిబ్బంది కేటాయింపులు చేశామని రజత్ కుమార్ స్పష్టం చేశారు.

## అత్యధికంగా ఓటర్ల నమోదు

అందాయని, వాటిలో 80% తిరస్కరించినట్లు తెలిపారు. ఏప్రిల్ 11 జరగబోయే సాధారణ ఎన్నికలకు ఈనెల 25 వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. శని, ఆదివారాల్లో సెలవు దినాలు అని ఆ రోజు నామినేషన్ స్వీకరించమని అయితే హోలీ రోజు మాత్రం నామినేషన్ స్వీకరిస్తామని ఆయన తెలిపారు. తొలి రోజైన నేడు రెండు నామినేషన్లు మాత్రమే దాఖలు అయ్యాయన్నారు. ఏప్రిల్ 11న జరిగే ఎన్నికలకు జిల్లాలో 4052 పోలింగ్ బూత్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అరకు, పాడేరు మినహా మిగిలిన అన్ని చోట్లా ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయి అన్నారు. అరుకు, పాడేరు లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే ఈ ఎన్నికలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ ఎన్నికల నిర్వహణకు 34 వేల మంది జనరల్ స్టాఫ్, పదివేల మంది పోలీస్ సిబ్బంది పలురకాల విధులకు హాజరవుతున్నట్లు తెలిపారు.

ఎం సి కేంద్రాన్ని పరిశీలించిన

పార్లమెంటు వ్యయ పరిశీలకులు మనోజ్ కుమార్ మేహ్రా...

విశాఖ పార్లమెంట్ నియోజకవర్గానికి వ్యయ పరిశీలకులుగా నియమితులైన 2000 బ్యాచ్ ఐఆర్ఎస్ అధికారి మనోజ్ కుమార్ మెహర సోమవారం ఎం సి అండ్ ఎం సి కేంద్రాన్ని పరిశీలించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, రేడియో, సోషల్ మాధ్యమాల్లో వచ్చే అడ్వర్టైజ్మెంట్లు , పెయిడ్ న్యూస్‌లను ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారో పరిశీలించారు.

## మోదీ తప్పిదాలను కాంగ్రెస్‌పై ఎంతో కాలం నెట్టలేరు

ఏచూరి సీతారాం



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీపై సీపీఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మండిపడ్డారు. తన తప్పిదాలను కాంగ్రెస్‌పై ఎంతోకాలం మోపలేరని, నరేంద్రమోదీ తప్పిదాల్ని ప్రజలు గమనిస్తున్నారని ఏచూరి అన్నారు. హర్యానాలో వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన పబ్లిక్ ర్యాలీలో ఆయన మాట్లాడుతూ మోదీ ప్రధానిగా ఉన్న సమయంలోనే రైతులు ఇంతపెద్ద సంఖ్యలో ఆత్మహత్యలు ఎందుకు చేసుకుంటున్నారు అని ప్రశ్నించారు. అంతే కాకుండా మోదీ చేసే తప్పులను కాంగ్రెస్‌పై నెడుతున్నారని, ఇది ఆయనకు ఒక అలవాటుగా మారిందని ఏచూరి విమర్శించారు. తాను చేసే తప్పులను కాంగ్రెస్‌పై నెట్టే దురలవాటు ప్రధానికి సోకింది. కాంగ్రెస్ చేసిన తప్పిదాల వల్లే ప్రజలు కాంగ్రెస్‌ను గత ఎన్నికల్లో దారుణంగా చీకొట్టారు. మోదీ ప్రధానమంత్రిగా ఐదేళ్లు పూర్తి చేసుకోబోతున్నారు. ఆయన తప్పుల్ని ప్రజల ముందు దాచలేరు అని ఏచూరి అన్నారు.

# వైసీపీ విజయానికి కృషి చేస్తాం

### గణేష్‌కు మద్దతుగా బోళెం నర్సింహమూర్తి వర్గీయులు



నర్సీపట్నంః వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త పెట్ల ఉమాశంకరగణేష్‌కు మద్దతుగా నర్సీపట్నం మండలం వేములపూడి మాజీ సర్పంచ్ బోళెం నర్సింహమూర్తి వర్గీయులు సోమవారం తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా గణేష్‌ను కలిసి తమ మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం నర్సింహమూర్తి మాట్లాడుతూ వైసిపి విజయానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం వైసిపి నాయకులు అంకంరెడ్డి జమీలు, నర్సింహమూర్తి వర్గీయులు పాల్గొన్నారు.

# గల్లంతైన ఇద్దరి మృతదేహాలు లభ్యం

నాతవరంః చినగొలుగొండపేట గ్రామానికి చెందిన బడ్డపు ఉమాదేవి(18), కుండేటి లోవవెంకటేష్(20) శనివారం స్కూటీ డ్రైవింగ్ నేర్చుకుంటూ ప్రమాదవశాత్తు ఏలేరు కాలవలో పడి గల్లంతైన విషయం తెలిసిందే. ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఉమాదేవి మతదేహం లభించగా, సోమవారం 8.30గంటలకు లోవ వెంకటేష్ మృతదేహం లభించింది. ఈ విషయం తెలుసుకున్న నాతవరం ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక గ్రామానికి చెందిన యువతి, యువకులు ప్రమాదవశాత్తు చనిపోవడం చాలా దురదృష్టకరమన్నారు. వీరి కుటుంబాలకి చంద్రన్న బీమా అందేలా చూస్తామన్నారు. నాతవరం ఎస్సై వి.సత్యనారాయణ మాట్లాడుతూ శనివారం రాత్రి 7 గంటలకు ప్రమాదవశాత్తు గల్లంతైన ఉమాదేవి మృతదేహం ఆదివారం సాయంత్రం 5 గంటలకు లభించిందని లోవ వెంకటేష్ మృతదేహం సోమవారం ఉదయం లభ్యమైందని చెప్పారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఇద్దరు మృతి చెందటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

### జనసేన సిద్ధాంతాలతోనే
# అన్ని వర్గాల అభ్యున్నతి

యలమంచిలి రూరల్ః జనసేన పార్టీ సిద్ధాంతాలతోనే అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. యలమంచిలిలో జనసేన పార్టీ ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు పార్థసారధి, సుందరపు విజయ్‌కుమార్‌లు విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అన్న మాట నిలబెట్టుకున్నందుకు తానెప్పుడూ రుణపడి ఉంటానన్నారు. యలమంచిలి మున్సిపాలిటీ ఇంటి పన్నులు వసూళ్లలో ప్రథమ స్థానంలో ఉందని అభివృద్ధి విషయంలో కాదని విమర్శించారు. ఎంపి అభ్యర్థి చింతల పార్థసారధి మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల ప్రజలు ఆర్థికాభివృద్ధికి నిర్లక్ష్యం చేశారని వివరించారు.

రాష్ట్రం బాగుండాలంటే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీను, లోవరాజు, అన్నం బాబ్జి, గుర్రాలశేఖర్, చిరంజీవి పాల్గొన్నారు.

### శ్రీచైతన్య స్కూల్ టెక్నోకరిక్యులమ్
# విద్యార్థుల ప్రతిభ

### నాసా అవార్డుల సాధనలో ప్రపంచ ఛాంపియన్‌గా శ్రీచైతన్య



విశాఖపట్నంః నాసా-నేషనల్ స్పేస్ సొసైటీ, అమెరికా వారు ప్రతి సంవత్సరం సంయుక్తంగా ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే వరల్డ్ వైడ్ స్పేస్ సెటిలమెంట్ కాంటెస్ట్ 2019లో ప్రకటించిన ఫలితాలలో వరుసగా 6వ సారి శ్రీచైతన్య విద్యార్థులు, అత్యధిక ప్రాజెక్టులను కైవసం చేసుకున్నారు. శ్రీచైతన్య స్కూల్స్‌లో 36 అవార్డులు మరియు 225 ప్రాజెక్టులు సెలెక్ట్ అవ్వగా అందులో శ్రీచైతన్య స్కూల్స్, ఉత్తరాంధ్రజోన్లో 6,7,8,9,10 తరగతులకు చెందిన విద్యార్థులు చేసిన ప్రాజెక్టుకు వరల్డ్ వైడ్ ప్రథమ బహుమతిని మరియు ఒక ఆనరబుల్ మెన్షన్ అవార్డుతోపాటు 43 ప్రాజెక్టులకు ఆహ్వానం అందుకొని సంచలనం సృష్టించారు. రాష్ట్రంలో మరే ఇతర విద్యాసంస్థకి సాధ్యం కాని ఫలితాలను తమ విద్యాసంస్థ సాధించినందుకు చాలా గర్వంగా ఉందని, అలాగే ఈ ప్రాజెక్టు చేసిన విద్యార్థులందరూ జూన్ 6 నుండి 9 వరకు వాషింగ్టన్ - డి.సి., యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో జరగనున్న ఇంటర్నేషనల్ స్పేస్ డెవలప్‌మెంట్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనటానికి అవకాశం పొందినందుకు చాలా సంతోషంగా ఉందని ఆ విద్యాసంస్థల ఎ.జి.ఎమ్-ఎమ్.వి. సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఇన్-ఛార్జ్ వై.ఆశిబాబు, ప్రిన్సిపాల్ ఎమ్.లతా సువర్ణ, నాసా ఇన్ చార్జ్ ఎన్.వి.మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఇప్పటివరకు ప్రకటించిన అన్ని జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి ఒలింపియాడ్ పరీక్షలందు, శ్రీచైతన్య తన అగ్రస్థానాన్ని నిలుపుకుంటూ, అత్యధిక ర్యాంకులు మరియు ఎంపికలో తన సత్తా చాటుతూ దేశంలోనే నెం.1 స్కూల్, శ్రీచైతన్య స్కూల్ అని మరొకసారి నిరూపించుకుంది అని శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సీమా తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మరియు ఉపాధ్యాయులను విద్యాసంస్థల చైర్మన్ డా బి.ఎస్.రావు ప్రత్యేకంగా అభినందించారు.

### ఉత్తర (ఉత్తమ) నియోజకవర్గంలో
# ఎన్నికల సమరానికి సై

- టీడీపీ ప్రభుత్వ హయాంలో 62 వేల కుటుంబాలకి లబ్ధి చేకూర్చాం
- ఉత్తర నియోజక వర్గం ప్రజల ఆదరణ మరువలేనిది
- నియోజక ప్రజలకు అండగ నేనుంటా
- ఎన్నికల ప్రచారంలో మంత్రి గంటా శ్రీనివాసరావు



కంచరపాలెంః టీడీపీ ప్రభుత్వం హయంలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల ద్వార 62 వేల కుటుంబాల ప్రజలకి లబ్ధి చేకూరిందని టీడీపీ ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు . ఈ మేరకు జీవీఎంసీ 39వ వార్డు పరిధి కప్పరాడ , ఎన్.జి.జి.ఓ .ఎస్ కోలని వద్ద నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంబించిన ఆయన ఈసందర్భంగా మాట్లాడారు . 2014లో విశాఖపట్నంలో హుదూద్ సృష్టించిన బీభత్సానికి నగరం అతలాకుతలమైందని, దీంతో స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా సహయక చర్యల్లో పాల్గొని కేవలం 10 రోజుల్లో విశాఖపట్నానికి పుర్వ వైభోగం తీసుకు వచ్చారన్నారు .టీడీపీ ప్రభుత్వం హయంలో విశాఖపట్నానికి అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చిందని అన్నారు . ఉత్తర నియోజకవర్గంలో ప్రజలు టీడీపీ కుటుంబ సభ్యులని గత 20 సంవత్సరాల నుండి సరైన నాయకుడు లేరని 1999 ఒక్కసారి టీడీపీ విజయం సాధించిందని, టీడీపీ మద్దతుతో బీజేపీ అభ్యర్థికి నియోజకవర్గంలో అవకాశం కల్పించడం జరిగిందని అయితే రాష్ట్రాల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండికూడా ఉత్తర నియోజకవర్గం ప్రతి పక్షంలో ఉండిపోయిందని కార్యకర్తలు ఆవేదన చెందేవారన్నారు . ఇప్పుడు ఆ పరిస్థితి లేదని ఉత్తర నియోజకవర్గంలో భారీ మెజారిటీతో టిడిపి అధికారం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు . ముఖ్యంగా విశాఖ నగరంలో ఉత్తర నియోజకవర్గం ఉత్తమ నియోజకవర్గమని అన్ని వర్గాల ప్రజలకు పుట్టినిల్లు లాంటిదని అటువంటి ఉత్తర నియోజకవర్గంలో తనకు రాబో వు ఎన్నికల్లో అవకాశం కల్పించి నందుకు టీడీపీ అధిష్టానానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానన్నారు . ఈ నెల 21 తేది నా టిడిపి కార్య కర్తలతో కలిపి నామినేషన్ దాఖలు చేయనున్న ట్లు మంత్రి గంటా పెర్కొన్నారు . నియోజక వర్గం ప్రజలకు తాను రక్షణ కవచంలా ఉంటానని భరోసా కల్పించారు . అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన టిడిపి కార్యకర్తలతో ముచ్చటించారు .

***38, 39 వార్డుల్లో***
***టిడిపి కార్యాలయాలు ప్రారంభం***

ఈ మేరకు ఉత్తర నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవి తేజ 38, 39వ వార్డుల్లో టిడిపి వార్డు కార్యాలయాలను ప్రారంబించారు . ప్రజల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించేం దుకు వార్డు కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు బరణికాన రామారావు , 38వ వార్డు అద్యక్షుడు గండి వీరన్న చౌదరి, వార్డు టీడీపీ నాయకులు తాతినేని శ్రీనివాసరావు, పెద్ద ఎత్తున మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పది పరీక్షలు

నర్సీపట్నంః పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. నర్సీపట్నం మండలంకు సంబంధించి 1937 మంది పరీక్షలు రాశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 1130, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 807 మంది పరీక్షలు రాశారు. పరీక్షల్లో మాస్ కాఫీయింగ్ జరగకుండా గట్టి చర్యలు తీసుకున్నారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించారు. 144 సెక్షన్ అమల్లో ఉంచారు.

# పేదల సంక్షేమానికే పట్టంకట్టండి

**తెలుగింటి ఆడపడుచులే టీడీపీకి కొండంత అండ**
**ఆథరించి ఘన విజయాలు అందిస్తున్నారు**
**ప్రచారంలోఎమ్మెల్యే వాసుపల్లి దూకుడు**
**బ్రహ్మరథం పడుతోన్న మహిళలు**
**హారతులతో ఘన స్వాగతం**
**ఎమ్మెల్యే వాసుపల్లి ప్రచార జోరు**



విశాఖపట్నంః తెలుగింటి ఆడపడుచులే టీడీపీకీ కొండంత అండ అని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. పార్టీ అవిర్భావం నుంచి ఆధరిస్తూ ఘన విజయాలు అందిస్తున్నారని గుర్తు చేశారు.

ఎమ్మెల్యే వాసుపల్లి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రతిపక్షాలు ఊహించని స్థాయిలో ఉధృత స్థాయిలో ప్రచారం చేస్తున్నారు. అడుగడుగునా ప్రజలతో మమేకం అవుతున్నారు. వాసుపల్లి దూకుడుతో ప్రతిపక్షాలకు ఊపిరాడడం లేదు. విశాఖ దక్షిణం, 20వ వార్డులో సోమవారం సుడిగాలి పర్యటన చేశారు. పేదలు, కష్టజీవులు, కార్మికులను కలుసుకున్నారు. పేదల సంక్షేమ ప్రభుత్వానికే మరోమారు పట్టం కట్టాలని కోరారు.

ప్రచారంలో ఆయనకుమహిళలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా హారతులతో ఘన స్వాగతం పలికారు. కన్నయ్యపేట, ప్రకాశరావు పేట, అంతోనీనగర్, బుజ్జంగరావుపేట, దండుబజార్ తదితర ప్రాంతాల్లో ప్రచారం జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగింటి ఆడుపడుచులు ఆత్మగౌర వంతో బతకాలనే ఆకాంక్షతోనే సిఎం చంద్రబాబు నాయుడు పసుపు-కుంకుమ అందజేస్తున్నారని వివరించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినపుడే దేశపురోగతి సాధ్యపడుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా నిలుదొక్కుకోవడానికి, పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి ప్రభుత్వం చేయూత అందిస్తుందన్నారు.

జీవనోపాధి కోర్సుల్లో శిక్షణ ఇవ్వడమే కాకుండా కుట్టుమిషన్లు అందజేసిందన్నారు. యువతులకు కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణిచ్చామన్నారు.

కార్యక్రమంలో వినయ్, సారిపిల్లి సంతోష్ అక్కరబోయిన సూరిబాబు, బెహరా వెంకటరత్నం, గుంపిన అప్పలరాజు, హనీఫ్, బంగారు రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 43 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

రోలుగుంటః రోలుగుంట మండలానికి సంబంధించి 21 పంచాయతీలకు గానూ 43 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో మొత్తం 36వేలకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మండలానికి ఇప్పటి వరకూ నలుగురిని సెక్టార్ అధికారులుగా ఎన్నికల కమిషన్ నియమించింది. సగటున ఒక్కొక్కరికి 10 పోలింగ్ కేంద్రాలను కేటాయించారు. ఓటింగ్ విధానానికి సంబంధించి ఆరు నెలల క్రితమే జిల్లా యంత్రాంగం పరిశీలన చేసింది. పంచాయతీకి నిర్దేశించిన ఓటర్లకు ఒకటి నుంచి నాలుగైదు కేంద్రాలను కేటాయించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఓటు వేసే ప్రదేశంలో విద్యుత్ సదుపాయం, తాగునీరు, ప్యాన్లు, మరుగుదొడ్లు, అంతర్జాల సదుపాయం అనుకూలంగా ఉండాలి. మండలానికి సంబంధించి చాలా కేంద్రాల్లో ఈ సదుపాయాలు సక్రమంగా అమలు కాలేదు. ఎంకె.పట్నంలోని పోలింగ్ కేంద్రం నంబరు 16, బుచ్చెంపేటలో పిఎస్ 12, కుసర్లపూడిలో పిఎస్‌లు 31, 32, 33 కేంద్రాల్లో దివ్యాంగులు ఓటు వేయడానికి వచ్చే ర్యాంపుల నిర్మాణాలు సరిగ్గా లేవని రెవెన్యూ అధికారులు గుర్తించారు. ఎక్కువ పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మించినప్పటికీ వాటిని వినియోగించకపోవడంతో నిరుపయోగంగా మారాయి.

చాలా చోట్ల ఇవి అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్నాయి. కొన్ని పాఠశాలలకు ప్రహారీలూ లేవు. ఎన్నికలకు ఇంకా నెల రోజులు కూడా సమయం లేకపోవడంతో మండల స్థాయిలో అధికారులు తర్జన భర్జన పడుతుఅన్నరు. ఈ విషయంపై ఆర్ఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లోని సమస్యలను ఇప్పటికే జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. పోలింగ్ నాటికి అన్ని సౌకర్యాలు సమకూరుతాయని తెలిపారు.

### రోడ్డుపై ఓపెన్ పోగులు లేకుండా చూడండి
# ఆరోగ్య విశాఖకు సహకరించండి

- 16వ వార్డులో పర్యటన - పరిశీలన
- బిన్లు తొలగించినట్లైతే చెత్త సేకరించేలా ఏర్పాట్లు చేయండి
- చెత్తను వేరు చేసి ఇవ్వకపోతే నోటీస్ జారీ చేయండి
- ప్లాన్‌కు వ్యతిరేకంగా నిర్మాణాలు, ఆక్రమణలు జరిగితే కఠిన చర్యలు
- శానిటరీ ఇన్‌స్పెక్టర్, మేస్త్రీ, వర్కర్లకు జీతం నిలుపుదలకు ఆదేశం
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: రెండవ జోన్ 16వ వార్డులో రోడ్డుపై ఓపెన్ పోగులు లేకుండా చూడాలని జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా 16వ వార్డు పిఠాపురం కాలనీలో పర్యటించి పలు సూచనలు చేశారు. వీధులలో బిన్లు తొలగించినట్లయితే చెత్తను కార్మికులు, వాహనాలు సేకరించేలా ఏర్పాట్లు చేయాలని హితవు పలికారు. ఇంటింటినుండి తడి - పొడి చెత్త వేరు చేసి ఇచ్చేలా చూడాలని కోరారు.

అపార్టుమెంట్‌వాసులు చెత్తను తడి - పొడి చెత్తగా వేరు చేసి రెండు డ్రమ్ములతో నిల్వ ఉంచి కార్మికులకు, చెత్త సేకరణ వాహనాలకు అందించాలని పేర్కొన్నారు. తడి - పొడి చెత్తను వేరు చేసి అందించకపోతే చెత్తను సేకరించవద్దని స్పష్టం చేశారు. చెత్తను వేరు చేసి ఇవ్వకపోతే నోటీసు జారీ చేయాలని కోరారు. అదేవిధంగా అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్ వేసిన తరువాత వచ్చిన మట్టిని వెంటనే తొలగించేలా చూడాలని కోరారు. ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్ కాంట్రాక్టర్లు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. అపార్టుమెంట్లు, గృహాల నిర్మాణం ప్లాన్‌కు వ్యతిరేకంగా నిర్మాణాలు, ఆక్రమణలు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా పారిశుధ్ధ్య నిర్వహణలో అలక్ష్యం, నిర్లక్ష్యం వహిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలు, పారిశుధ్ధ్య కార్మికులకు 16వ వార్డులో జీతాలను నిలుపుదల చేయాలని ఆదేశించారు. పారిశుధ్యాన్ని సక్రమంగా నిర్వర్తించి సంతృప్తికరంగా నిర్వహిస్తేనే జీతాలు మంజూరవుతాయని పేర్కొన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని, ఆరోగ్య విశాఖకు దోహదపడాలని కోరారు. పర్యటనలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బంగార్రాజు, ఎసిపి నాయుడు, డిఇ శ్రీనివాస్, ఎఎంఒహెచ్ డా॥ ఎస్.జయరాం తదితరులు పాల్గొన్నారు.

# గీతం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

సాగర్‌నగర్ : స్థానిక తిమ్మాపురం మండల ప్రజా పరిషత్ స్కూల్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇజనీరింగ్ (ఈఈఈ) ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆద్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకమైన శిభిరం సోమవారం తేది 18-03-19 ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలను దత్తతకు స్వీకరించి పాఠశాలలో కంప్యూటర్ పట్ల అవగాహన కలిగించడం అభినందనీయమన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మానవ సంబంధాల ప్రాధాన్యతను అర్థం చేసుకోవాలన్నారు.ఏ రంగంలో ఉన్నా సమాజం పట్ల బాధ్యాతను మరవకూడదన్నారు.ఈఈఈ ఎన్.ఎస్.ఎస్ యునిట్ 12 వలంటీర్లు వాటర్ ఫిల్టర్‌ను పాఠశాలకు ప్రధానం చేశారు.

కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌స్ వైద్య బృందం ఆద్వర్యంలో 150 పాఠశాల విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను సహితం ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఈ.ఓ కె.ఎ.బాలమని, స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.అనురాధ, ఈఈఈ విభాగం అధిపతి ఎ.రాములు, ఎన్ఎస్-ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ జి.వీరేశ్వరస్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.వినోద్ కుమార్ శిభిరంలో పాల్గొన్నారు. ప్రత్యేక శిభిరంలో బాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులకు జల సంరక్షణపై అవగాహన కల్పించారు.

**శ్రీనివాస్‌కు గీతం పిహెచ్‌డి అవార్డు**

ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఇ.సి.ఇ) విభాగంలో మోషన్ ఎస్టీమేషన్ ఆల్గరిథమ్స్ పై జరిపిన పరిశోధనలకు గాను బాచు.శ్రీనివాసుకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పి.హెచ్.డి.అవార్డును ప్రకటించింది.

దృష్య ప్రధానం గల వీడియోలను తక్కువ స్టోరేజితో సమర్థంగా బదిలీ చేయడంపై డాక్టర్ బి.శ్రీనివాస్ తమ పరిశోధనా వ్యాసం ద్వారా నిరుపించారు. డాక్టర్ కె.మంజనాధాచారి మార్గదర్శకంలో డాక్టర్ బి.శ్రీనివాస్ తన పరిశోధనలు జరిపారు.

# జివిఎంసి గ్రీవెన్సుకు 38 పిర్యాదులు

విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 38 ఫిర్యాదులు అందాయి. జివియంసి అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 38 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 27 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్‌కు సంబంధించి 8, ఆరవ జోన్‌కు సంబంధించి 3 ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 9, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 3, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 3, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 2, ఇతరులకు సంబంధించి 21 పిర్యాదులు అందాయి.

# డయల్ యువర్ కమిషనర్‌కు 10 ఫిర్యాదులు

విశాఖపట్నం : జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 10 ఫిర్యాదులు అందాయి. ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతి రావు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి రెండు, ఐదవ జోన్‌కు సంబంధించి నాలుగు, ఆరవ జోన్‌కు సంబంధించి నాలుగు ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులు లోగా నివేదిక సమర్పించాలని కోరారు.


**శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం.. సింహాచలం.. విశాఖపట్నం జిల్లా**



**ఆర్.సి.నెం.సి3/590/2019, తేది. 16.03.2019**
**ఫోన్: 2764949, సెల్ నెం. 9959446669**
**టెండరు - కమ్ బహిరంగ వేలం ప్రకటన**

శ్రీ స్వామివారికి చెందిన గోపాలపట్నం పెట్రోలు బంకు వద్ద ప్రతి బుధవారం జరుగు సంత యందు ఆశీలను మరియు గోపాలపట్నం పెట్రోలు బంకు వద్ద బుధవారం మినహా మిగిలిన రోజులలో పార్కింగ్ ఫీజును వసూలు చేసుకొనే లైసెన్సు హక్కునకు తేది.01.04.2019 నుండి 30.09.2019 వరకు అనగా 6 నెలల కాల పరిమితికి మాత్రమే మరియు శ్రీ స్వామివారి కొండ దిగువ మార్కెట్టు నందు చిల్లర దుఖాణములు అశీలను వసూలు చేసుకొనే హక్కునకు మరయు కొండదిగువ పుష్కరిణి చెరువు గట్టుపైన కొబ్బరికాయలు, పూజాసామాగ్రి విక్రయము చేసుకొనే లైసెన్సు హక్కునకు తే.30.03.2019 దిన ఉదయం గం॥11.00ల నుండి కొండదిగువ విజయరామరాజు కళ్యాణమండపము నందు టెండర్ - కమ్ - బహిరంగ వేలము నిర్వహించబడును. టెండరు బాక్సు నందు తేది.30.03.2019 ఉదయం గం॥ 9.00 ని॥ల నుండి 11.00 గం.లోపున సీల్డు టెండర్లు వేయవలెను. అనంతరము బహిరంగవేలము జరుపబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయం పని చేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

సం/- కె. రామచంద్రమోహన్
కార్యనిర్వహణాధికారి

విజయభాను

## సంపాదకీయం

### నెహ్రూ వ్యక్తిత్వహననం

నిజానికి సర్దార్ పటేల్ స్వాతంత్ర్యోమ జీవితమంతా కాంగ్రెస్‌తోనే ముడిపడి ఉన్నది. గాంధీ హత్య తర్వాత అర్ఎస్ఎస్‌ను నిషేధించడంలో ఆయన ప్రమేయం ఉన్నది. అయితే ఆర్ఎస్ఎస్‌కు ఈ హత్యతో సంబంధం లేకున్నా, ఇటువంటి సంస్థల భావజాలం హత్యకు దారితీసిందనే అభిప్రాయం ఆయనది. దేశ విభజనకు నెహ్రూ ఒక్కరే బాధ్యులు అనడం కూడా తప్పుడు అవగాహన. ఇందులో నెహ్రూ కన్నా పటేల్ పాత్ర ప్రధానమైనది. బీజేపీ పెద్దలు మరోసారి తొలి ప్రధాని నెహ్రూపై నోరుపారేసుకున్నారు. జైషే మహ్మద్ అధిప తి మసూద్ అజర్‌ను ప్రపంచ ఉగ్రవాదిగా గుర్తించే ఐక్య రాజ్య సమితి తీర్మానానికి చైనా అడ్డుపడిన వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేశారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు మోదీ భయపడిపోతున్నారంటూ రాహుల్‌గాంధీ అవహేళ న చేశారు. దీనికి స్పందనగా బీజేపీ ప్రతినిధి, కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ నెహ్రూపై విరుచుకు పడ్డారు. కశ్మీర్, చైనా సమస్యల పాపమంతా నెహ్రూదే అనే రీతిలో విరుచుకుపడ్డారు. ఒక్క కశ్మీర్ విషయంలోనో, చైనా విషయంలోనో కాదు, అనేక సమస్యలకు, నేటి దేశ దుస్థితికి నాటి నెహ్రూ విధానాలే కారణమన్నట్టుగా ప్రచారం సాగుతున్నది. నెహ్రూకు బదులుగా సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ప్రధాని అయితే దేశం మరోవిధంగా ఉండేదని, నిజానికి ఆయనకే ఎక్కువ ప్రాబల్యం ఉన్నప్పటికీ, గాంధీ మూలంగా వెనుకకు తగ్గారని కూడా ఇటీవలికాలంలో బీజేపీ బృందం ప్రచారం సాగిస్తున్నది. ఇందులో కొన్ని అసత్యాలైతే, మరికొన్ని అర్ధసత్యాలు, అసందర్భంగా ఉటంకించే అంశాలు. ఇది చాలదన్నట్టు కొన్ని శక్తులు నెహ్రూపై వ్యక్తిగతంగా, ఆయన కుటుంబంపై అనేక దిగజారుడు రాతలను ప్రచారంలో పెడుతున్నాయి. ఈ అభ్యంతరకర ప్రచారాలకు నేరుగా బీజేపీ బృందంతో సంబంధం లేకపోవచ్చు. కానీ రాతలు స్థూలంగా వీరు నెహ్రూ వ్యక్తిత్వాన్ని కించపరుచాలనే బీజేపీ పథకంతో ఏకీభావం కలిగి ఉన్నాయి. రెండు ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి.

స్వాతంత్ర్యానంతర చరిత్రలో ఏనాడూ లేని విధంగా ఒకవైపు మోదీని విమర్శించడమే దేశద్రోహమనే రీతిలో భయానక పరిస్థితిని కల్పించే ప్రయత్నం సాగుతున్నది. మరోవైపు స్వాతంత్ర్యోద్యమ అగ్రతార, నవభారతానికి అన్ని రం గాల్లో పునాదివేసిన దార్శనికుడు నెహ్రూపై మాత్రం అత్యంత నీచపు రాతలు ప్రచారంలో పెట్టడం తీవ్రమైన విషయం. మొఘల్ ఆస్థానంలోని ఒక ముస్లిం ఉద్యోగి నెహ్రూ కుటుంబానికి మూల పురుషుడని, ఆఫ్ఘన్ వారసత్వం గల కుటుంబమనీ, లేదా వివాహేతర సంబంధాల నుంచి వీరి కుటుంబీకులు జన్మించారని, ఇందిరాగాంధీ ముస్లింను వివాహమాడారని, వీరం తా రహస్యంగా ఖాన్ వంశస్థులని- ఇట్లా రకరకాల అబద్ధపు రాతలు సోషల్‌మీడియాలో ప్రచారంలో పెట్టడం దేశభక్తి అనిపించుకోదు. నిజానికి ఎవరు ఏ కుటుంబం నుంచి లేదా ఏ మతం నుంచి అయినా రావచ్చు, భారత సమా జం అందరిని సమానంగా అక్కున చేర్చుకుంటుంది. కానీ ఈ అబద్ధపు రాతల వెనుక గల ఆంతర్యం తెలువనిదేమీ కాదు. నెహ్రూ కుటుంబానికి ఈ దేశం పట్ల విధేయత లేదని, దేశానికి రహస్యంగా ద్రోహం చేస్తున్నదని ప్రచారం చేయడమే అబద్ధపు రాతలను ప్రోత్సహించేవారి లక్ష్యం. నెహ్రూకాలం నాటి కాంగ్రెస్ పార్టీకి, నేటి రాహుల్‌గాంధీ నేతృత్వంలోని పార్టీకి పేరులో తప్ప పోలికే లేదు. జన్యుపరంగా రాహుల్‌గాంధీ నెహ్రూ వారసుడు కావచ్చు. కానీ నెహ్రూ వారసత్వం అంటే రాహుల్‌గాంధీ కాదు. అది విస్తృతార్థంలో దేశ లౌకిక, ప్రజాస్వామిక స్వరూపం. ఈ దేశనిర్మాణంలో అనేకమంది స్వాతంత్ర్యోద్యమ ప్రముఖులు పాలుపంచుకున్నారు. కానీ నెహ్రూకు ఈ దేశం బ్రిటన్, ఫ్రాన్స్ తదితర యురోపియన్ దేశాలకు దీటుగా ఒక లౌకిక, ప్రజాస్వామ్య రాజ్యంగా విలసిల్లాలనే స్పష్టమైన దార్శనిక త ఉన్నది. ఇవాళ అంతరిక్షం మొదలుకొని అణుశక్తి వరకు అన్నిరంగాల్లో దేశం ఈ స్థాయిలో ఉన్నదీ అంటే నెహ్రూ వేసిన బాటే. ఈ అబద్ధాల ప్రచారకర్తల లక్ష్యం ఈ దేశ ప్రజాస్వామిక వ్యవస్థలను, స్వావలంబనను నాశనం చేయాలనేదే. ఆధునిక విలువలకు ప్రతీకగా ఉన్న నెహ్రూను కించపరిచేది అందుకే. నెహ్రూకు బదులుగా సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌ను నెత్తికి ఎత్తుకోవడం కూడా ఈ పన్నాగంలో భాగమే. నిజానికి సర్దార్ పటేల్ స్వాతంత్ర్యోమ జీవితమంతా కాంగ్రెస్‌తోనే ముడిపడి ఉన్నది. గాంధీ హత్య తర్వాత అర్ఎస్ఎస్‌ను నిషేధించడంలో ఆయన ప్రమేయం ఉన్నది. అయితే ఆర్ఎస్ఎస్‌కు ఈ హత్యతో సంబంధం లేకున్నా, ఇటువంటి సంస్థల భావజాలం హత్యకు దారితీసిందనే అభిప్రాయం ఆయనది. దేశ విభజనకు నెహ్రూ ఒక్కరే బాధ్యులు అనడం కూడా తప్పుడు అవగాహన. ఇందులో నెహ్రూ కన్నా పటేల్ పాత్ర ప్రధానమైనది. కాంగ్రెస్‌లో లెఫ్టిస్టులు, రైటిస్టు లు- భిన్న భావజాలాల వారున్నారు.

# భీమిలి టిక్కెట్ స్థానికులకే ఇవ్వాలి



భీమునిపట్నం : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం గిడ్డంగుల డైరెక్టర్ మణి శంకర్ నాయుడు మాట్లాడుతూ భీమిలీ నియోజకవర్గానికి అభ్యర్థిని ఇప్పటివరకు ప్రకటించక పోవడంతో నాయుకులు అసహనానికి గురయ్యారు అదిష్టానం ఇపట్టికైన స్థానికులకు సీటు కేటాయిస్తే అందరూ కలిసి కట్టుగా పనిచేసి గెలుపించు కుంటామని వారు తెలిపారు. స్థానికులకు ఇవ్వక పోతే పార్టీకి మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని బారు అన్నారు . పార్టీ ఆవిర్భవం నుండి భీమిలీ నియోజక వర్గానికి చాలా ప్రత్యేకత ఉందని ఆలాంటి నియోజకవర్గంలో నామినేషన్ ప్రక్రియ మొదలయినప్పటి ఇప్పటివరకు అభ్యర్థిని ప్రకటించ కుండా ఉండటం చాలా దురదృష్టకరమని అన్నారు. వెంటనే అధిష్టానం స్పందించి స్థానికులకు సీటు కేటాయించకపోతే తెలుగుదేశం పార్టీ కి మూకుమ్మడి గా రాజీనామాలు చేస్తామని తెలియజేసారు.

ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణం, డి.ఎల్.డి.ఎ.ఛైర్మన్ గాడు వెంకటప్పడు , భీమిలీ ఎంపీపీ యరబాల కృష్ణవేణి అనిల్ ప్రసాద్ , ఆనందపురం ఎంపీపీ వరలక్ష్మి, బమ్మిడి ఉమ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కొప్పల ప్రభావతి, మండల పార్టీ అధ్యక్షులు డి.ఎ.యన్. రాజు, బి.ఆర్.బి. నాయుడు,కాళ్ళ నగేష్ కుమార్, భీమిలి తగరపువలస డివిజన్ అద్యక్షులు గంటా.నూకరాజు, కొప్పల్ రమేష్, పార్టీ నాయకులు పి.యోగి, కాసరపు నాగరాజు, గిడుతూరి శ్రీనివాసరావు, అప్పికొండ నూకరాజు, కె అప్పన్న జీ రాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమకవి సమయం

### అవినీతిపై సమరం

మబ్బు కమ్మి ఆకాశం నిశీధికి నెలవైంది
దట్టంగా అలుముకున్న అమాసపు చీకట్లు
సమాజ ప్రగతికి ప్రతిబంధకాలౌతుంటే
నిద్రాణమైన వ్యవస్థలో జీవచ్ఛవంగా కాలం వెళ్లబుస్తామా?
లేక చైతన్యపు పాంచజన్యాన్ని పిడికిట పట్టి సమరశంఖారావం చేద్దామా?
ఇంతలో..
ఆ చీకట్లను చీల్చేందుకు ఓ వృద్ధవరేణ్యుడు
చైతన్య జ్యోతిని చేతపట్టి దిశానిర్దేశం చేస్తున్నాడు
కదలండి ఉపేక్షించక తన అడుగుల్లో అడుగేస్తూ..
అవినీతి చీకట్లను తుదముట్టించేందుకు!
తునాతునకలుగా చేసి అవినీతి భూతాన్ని
ఆనవాళ్లు మిగల్చకుండా భూస్థాపితం చేద్దాం
వేల వెన్నెలల వెలుగుల్లో నవ్య జగతిని నిర్మిద్దాం
పదండి ముందుకు.. పదండి తోసుకు..
వడివడిగా కదం కలుపుదాం..
అవినీతి రహిత సమాజాన్ని స్థాపిద్దాం..

...కవితా రచన
కెవిఎస్.నరసింహం

# 15 నుంచి ఆధ్యాత్మిక చక్రవర్తి

### హజరత్ ఖాదర్ బాబా గంధమహోత్సవం : సూఫీ మహాత్మ అతావుల్లా షా



విజయనగరం : ఆధ్యాత్మిక శిఖర సముదాయ సన్నిధిలో సూఫీ సూర్యోదయ సువర్ణ ఉత్సవం చిరునగవులతో మానవ జీవితాలను చిన్మయం చేసిన చరితార్థులు మహా మహితాత్ములు హజరత్ సయ్యద్ ఖాదర్ వలి(ర.) వారి 60వ గంధమహోత్సవం ఏప్రియల్ 15 వ తేదీనుంచి ప్రారంభమౌతుందని ఖదర్ బాబా ప్రియశిష్యులు సూఫీ మహాత్మ అతావుల్లా షరీఫ్ షా ఖాదరీ బాబా తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉదయం స్థానిక బాబామెట్టలో ఖాదర్ వలి దర్బార్‌లో గంధమహోత్సవం పోస్టర్‌ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది పవిత్రాత్మక, చారిత్రాత్మక మహా సమా హారం అన్నారు. ఎందరో మహనీయులు నడయాడిన విజయనంగరంలో ఖాదర్ వలీ బాబా వారి ఆధ్యాత్మిక వైభవం ఒక సువర్ణ అధ్యాయమని తెలిపారు. ఏప్రియల్ 15వతేదీ సోమవారం ఉరుసు (గంధ మహోత్సవం) పవిత్ర ఖురాన్ పఠనం, జెండా చాదర్ సమర్పణ ఉంటుందిని వివరించారు. 16వ తేదీ మంగళవారం దర్బార్ షరీఫ్ నుంచి నషాన్, చాదర్, సందల్ షరీఫ్‌లతో ఫకీర్ మేళా, ఊరేగింపు నిర్వహిస్తున్నామని అన్నారు. 17వ తేదీ చాదర్ దస్తార్‌బందీ, చిరాగ (దీపారాధన), తబరుక్(ప్రసాదాల పంపిణీ) (ఉరుసు కార్యక్రమాలు ముగింపు) ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉరుసు నిర్వాహక ప్రతినిధి జాఫర్ షరీఫ్, ఖ్వాజా మొహియుద్దీనన్ (విజయవాడ), ఎం.డి.ఖలీలుల్లా షరీఫ్ తదితర భక్తులు పాల్గొన్నారు. ఉరుసు సందర్భంగా వేలాదిమందికి మూడు రోజుల అన్న సమారాధన నిరంతరాయంగా జరుగుతుందని తెలిపారు.

## పంచాంగం

| మాసం : ఫా॥శుక్ల ; తిథి : త్రయోదశి ప.12.08; మఘ | మంగళవారం |
|---|---|
| సా.5.28; ఉ.వ.6.20ల 7.49; రా.వ.12.57ల 2..27. | 19-03-2019 |

**మేషం** : కాళ్లు, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కొంటారు. టెక్నికల్, ఎలక్ట్రానికల్ రంగాల్లోని వారికి శుభదాయకం విహార యాత్రల్లో ఉల్లాసంగా గడుపుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. ప్రింటింగ్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం తప్పవు. దైవ, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. స్త్రీలకు చుట్టుప్రక్కల వారినుంచి సమ స్యలు ఎదురవుతాయి. **వృషభం** : కొంతమంది మీ వ్యాఖ్యలను అపార్థం చేసు కుంటారు. ఆత్మీయుల రాక సంతోషం కలిగిస్తుంది. రేపటి గురించి ఆలోచనలు సాగిస్తారు. ఒకానొక సందర్భంలో మీ కుటుంబీకుల ధోరణి అసహనం కలిగి స్తుంది. **మిథునం** : రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ లక్ష్యం నెరవేరుతుంది. ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకోవటం వల్ల విమర్శలు తప్పవు. కుటుంబీకులు, ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ కార్య క్రమాలు, పనులు వాయిదా పడతాయి. అకాల భోజనం వల్ల ఆరోగ్యంలో చికాకులు తప్పవు. ఎండుమిర్చి ధరలు అధికమవుతాయి. పాత మిత్రులను కలుసు కుంటారు. **కర్కాటకం** : నిరుద్యోగులు బోగస్ ప్రకటనలవల్ల నష్టపోయే ఆస్కారం ఉంది. జాగ్రత్త వహించండి. ఆసక్తికరమైన విషయాలు చర్చిస్తారు. స్త్రీలకు పని భారం అధికం అవుతుంది. ఉద్యోగస్తులు విశ్రాంతి పొందుతారు. దూర ప్రయాణాలలో మెలకువ వహించండి. బంధువుల రాక వల్ల ఖర్చులు అధికం అవుతాయి. కొత్త రుణాలకు ప్రయత్నాలు చేస్తారు. **సింహం** : ఆర్థికంగా అభివృద్ధి పొందుతారు. ఆత్మీయుల నుంచి ఒక ముఖ్య సమాచారం అందు కుంటారు. ప్రతి విషయంలోను అత్యంత జాగ్రత్తగా వ్యవహరించవలసి ఉంటుంది. ప్రముఖులను కలుసుకుని ముఖ్యమైన విషయాల గురించి చర్చిస్తారు. స్త్రీలు షాపింగ్ విషయాలలో జాగ్రత్తగా వ్యవహరించండి. వాహనం నడుపుతున్నప్పుడు మెలకువ వహించండి. **కన్య** : పత్రికా సంస్థల్లోని వారికి ఒత్తిడి, పనిభారం అధికం. కుటుంబీకుల మధ్య కొత్త కొత్త విషయాలు చర్చకు వస్తాయి. మీ శ్రీమతి వైఖరి ఆగ్రహం కలిగిస్తుంది. ఖర్చులు అధికం. ప్రముఖుల కోసం వేచియుండక తప్పదు. ఆత్మీయులకు, చిన్నారులకు విలువైన కానుకలందిస్తారు. నూతన పరిచయాలు ఏర్పడతాయి. ఏ పనిమీదా ఆసక్తి అంతగా ఉండదు. **తుల** : మీ ఆలోచనలు క్రియారూపంలో పెట్టండి. . అవివాహితులు శుభ వార్తలు వింటారు. ఖర్చులు మీ అంచనాలను దాటుతాయి. మీ సంతానంలో మార్పు కానరాగలదు. పారిశ్రామిక రంగాల్లోని వారికి ఒత్తిడి పెరుగుతుంది. పెద్దలను, ప్రముఖులను కలుసుకుంటారు. ఒక కార్యక్రమం మీకు అనుకూలంగా మారుతుంది. **వృశ్చికం** : వృత్తి వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. తొందరపడి సంభాషించటం వల్ల ఇబ్బందులకు గురికాక తప్పదు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. దైవ కార్యక్రమాల పట్ల ఏకాగ్రత వహిస్తారు. మీ కుటుంబీకుల మొండివైఖరి చికాకు కలిగిస్తుంది. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ సంతానంతో సరదాగా కాలక్షేపం చేస్తారు. **ధనుస్సు** : సోదరీ, సోదరుల మధ్య అనుబంధాలు బలపడతాయి.

# విశాఖ పార్లమెంట్‌కు రాజశేఖర్ పోటీ చేయాలి



పెదగంట్యాడ : ఇంటక్ జాతీయ కార్యదర్శి, స్టీల్ ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్‌కు కాంగ్రెస్ పార్టీ విశాఖ లోక్‌సభ స్థానం కేటాయించాలని స్టీల్ ఇంటక్ తీర్మాణం చేసింది. స్టీల్‌ప్లాంట్ సెంట్రల్ స్టోర్స్ జంక్షన్ వద్ద సోమవారం జరిగిన కార్యక్రమంలో జాతీయ స్థాయిలో అగ్ర కార్మిక సంఘంగా ఉన్న ఇంటక్‌కు కార్మిక వర్గంలో మంచి పేరుందని, పారిశ్రామిక జిల్లాగా పేరొందిన విశాఖ జిల్లాలో కార్మిక వర్గం చాలా ఎక్కువగా ఉందని, ఈ క్రమంలో టికెట్లు కేటాయించాలని కోరారు. అనంతరం మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ కార్మిక నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, జిల్లా వ్యాప్తంగా కార్మిక వర్గం విస్తరించి ఉందని, లోక్ స్థానంకు పోటీ చేసేం దుకు సిద్దంగా ఉన్నానని ప్రకటించారు. కార్మిక వర్గం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. చట్టసభలో కార్మిక నేత ఉంటే కార్మికులకు మరిన్ని సంక్షేమ చర్యలు తీసుకు రావచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కబడ్డి పోటీల్లో బంగారు పతకం సా3ధించిన మొల్లి అప్పలరాజును సత్కరించారు. కార్య క్రమంలో గంధం వెంకటరావు, సంపూర్ణం, ఎంఎన్‌రెడ్డి, బిఎంకె నాయక్, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, డి మోహన్, పిఎస్ఎన్ మూర్తి, మొల్లి ఈశ్వరరావు, గంగవరం గోపి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో వలసల వెల్లువ



నర్సీపట్నం : మున్సిపాలిటీలోని 23వ వార్డులో గల ధనిమిరెడ్డివీధికి చెందిన సుమారు 50 కుటుంబాలు, అయ్యన్నపాలెంలో ఉన్న మూడు గవర కుటుంబాలు దనిమిరెడ్డి మధు ఆధ్వర్యంలో మంత్రి అయ్యన్న పాత్రుడు సమక్షంలో వైసిపి నుండి టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు పార్టీ కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు. ఈ సంధర్భంగా అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎన్నికల ముందు పార్టీలోకి చేరి మరింత బలాన్ని సమకూరుస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా పెట్టుకున్నారని మంత్రి అన్నారు. ఈ సంధర్భంగా పార్టీలోకి చేరిన దనిమిరెడ్డి అప్పన్న, హరి, వినోద్, గణేష్‌లు మాట్లాడుతూ నియోజకవర్గంలో అయ్యన్న పాత్రుడు గారు చేసిన అభివృద్ధిని చూసి, అంతేకాకుండా ఆయన అండగా నిలబడతారన్న నమ్మకంతో తెలుగు దేశం పార్టీలోకి చేరినట్టు తెలిపారు.

# మల్కాపురం పోలీసులు ఆధ్వర్యంలో ఓటర్ల అవగాహన సదస్సు



ములగాడ: జీవీఎంసీ 47 వార్డు పరిధిలోగల శ్రీహరిపురం కోరమండల్ మైదానంలో మల్కాపురం పోలీసులు ఆధ్వర్యంలో సోమవారం ఓటర్ల అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి సౌత్ ఏసిపి టి.మురళి పాల్గొని ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఎటువంటి ర్యాలీలో మరియు సభల్లో ఇతరులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మైక్‌లతో హోరెత్తి రాదని ఫ్లెక్సీలను బ్యానర్లను కట్టరాదని అన్నారు రానున్న ఎన్నికలు సజావుగా సాగే టట్లు అధికారులకు సహకరించాలని అదేవిధంగా మద్యం తాగి ఇటువంటి తగాదాలకు దారి తీసిన వారిపై కఠిన చర్యలు తప్పవని వీటన్నిటికీ రాజకీయ నాయకులతోపాటు ప్రజలు కూడా సహకరించాలని కఠినంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మల్కాపురం సిఐ లంక భాస్కర్ రావు ఎస్ ఐ రాంబాబు సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# విశాఖ తెదేపా ఎంపిగా శ్రీభరత్ పేరు ప్రకటించాలి

విశాఖపట్నం : తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సోమవారం ఉదయం హోటల్ దసపల్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విశాఖ ఎంపిగా శ్రీభరత్ పేరు ప్రకటించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును కోరారు. ఈసందర్భంగా రామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు కాబట్టి అలాగే విశాఖ ప్రజలు, మహిళలు, యువత, మేధావులు, ఎన్‌జిఓలు అందరూ భరత్‌ను రావాలని కోరుకుంటున్నారు. స్వర్గీయ ఎం.వి.వి.ఎస్. మూర్తి గారు తన మనవడు శ్రీ భరత్‌ను విశాఖ ఎంపిగా చూడాలని ఆయన ఆశపడే వారని ఈ సందర్భంగా రామ్ గుర్తు చేశారు.

విశాఖ తెలుగుదేశం అంటే ఎం.వి.వి.ఎస్. మూర్తి అలాగే ఎం.వి.వి.ఎస్.మూర్తి అంటే విశాఖ తెలుగుదేశంగా ప్రజలు ఆదరించేవారు. రాష్ట్రంలోనే 25 పార్లమెంట్‌లో విశాఖ పార్లమెంట్‌ను భారీ మెజార్టీగా నెం.1 స్థానంలో నిలబెడతామని తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడును మనవి చేసుకుంటున్నాను.

# ఎన్నికల వేళ ప్రత్యేక పోలీసు దళాల కవాతు



అన్నవరం : తూ.గోజిల్లా వచ్చే నెల 11న రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక పోలీస్ దళాలు కవాతు నిర్వహించాయి. స్టేషన్ పరిధిలో గల శంఖవరం, రౌతులపూడి మండలాల గ్రామాలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటుహక్కు వినియోగించుకునేందుకు వీలుగా బి.ఎస్.ఎఫ్. ( బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ) 100 మందిని నియమించడం జరిగింది. సోమవారం ఉదయం వారు ప్రత్తిపాడు సి.ఐ మారుతీరావు ఆధ్వర్యంలో స్టేషన్ పరిధిలోని గ్రామాలలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సి. ఐ విలేఖరులుతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. అందులో భాగంగా ప్రజలు ప్రశాంతంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని, ఎవ్వరి ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛయుత వాతావరణంలో ప్రతీ ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు. ప్రజలు ఎటువంటి భయబ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటుహక్కు వినియోగించుకునేలా వారిలో చైతన్యం జలిగించేందుకు కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యేవరకూ ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణకు 100 మంది బి.ఎస్.ఎఫ్., సి.ఆర్.పి.ఎఫ్ జవాన్లు అన్నవరం స్టేషన్‌కు చేరుకున్నారని, వారిని గస్తీ ఉంచుతామని తెలిపారు. ముఖ్యంగా ఏజన్సీ ప్రాంతంతో పాటు అల్లర్లుజరిగే అవకాశమున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అసాంఘిక, సంఘ వ్యతిరేక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపి ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమకు నచ్చిన అభ్యర్థులకు ఓటువేసేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నవరం ఎస్.ఐ. మురళీమోహన్, ఏ ఎస్.ఐ తమ్మన్నాయుడు, ట్రైనింగ ఎస్.ఐ తోట సునీత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2560004

**ప్లాట్లు అమ్మకంనకు గలవు**

సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9866955823; 8247641310

## రావాలి జగన్ కావాలి అవంతీ

భీమునిపట్నం : తగరపు వలస పరిధిలో వైకాపా అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు తగరపు వలస 11వవార్డు లో సత్యనారాయణ పేట, మీ సేవ తదితర ప్రాంతాల్లో ప్రచారం చేసారు. సోమవారం భీమిలి మండలం లోని రేఖవానిపాలెం పంచాయతీ, బొడ్డవాని పాలెం లో వైకాపా నాయకులు ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా వైకాపా నాయ కులు మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గ పరిధిలో అసెంబ్లీ స్థానం లో అవంతి శ్రీనివాస రావును,అదేవిధంగా విశాఖ పార్లమెంట్ స్థానంలో ఎం.వి.వి సత్యనారాయణ లకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిల్ల కరుణాకర్ రెడ్డి ,చిల్ల భాస్కర్ రెడ్డి, చిల్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## మొదటి రోజు నామినేషన్ నిల్

భీమునిపట్నం : స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో సోమవారం నుండి నామి నేషన్ ప్రక్రియ మొదలయి నప్పటి మొదటి రోజు ఏ ఒక్క పార్టీ నుండి నామినేషన్ దాఖలు కాలేదు. ప్రధాన పార్టీలలో వైసీపీ 22వ తారీఖున నామినేషన్ దాఖలు చేయడానికి ముహూర్తం పెట్టుకోగా, టీడీపీ కి గాని, జన సేనకి గాని ఇంతవరకు అభ్య ర్థులు ఖరారు కాకపోవడంతో వారి నామినేషన్ల విషయమై ఇంతవరకు ఎటువంటి సమాచారం లేదు. ఇది ఇలా ఉండగా గతంలో స్వతంత్ర అభ్యర్థులు కూడా నామినేషన్లు దాఖలు చేసి ఉన్నారు. ఈసారి ఎన్నికలలో ఇంతవరకు ఎటు వంటి సూచనలు లేవు. నామి నేషన్లు దాఖలు చేయడానికి ఆఖరు తేదీ 25 కాగా ఇంకా ఏడు రోజుల గడువులో రెండు రోజులు లీ, ఆదివారం సెలవులు పోగా ఇంకా ఐదు రోజులు మాత్రమే మిగిలి ఉన్నవి.

## 200 మందికి హోమియో వైద్య సేవలు



భీమునిపట్నం : స్థానిక చిన్నబజార్, డచ్ రోడ్డు వద్ద కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన ఉచిత హోమియో వైద్య శిబిరం 200 మందికి ఉచిత పరీక్షలు నిర్వ హించామని కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి చెప్పారు. ఈ శిబిరం లో హోమియో వైద్యలు మోహన్ రావు, ప్రసాదరావులు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఇందులో పౌండేషన్ డైరెక్టరులు కలిగొట్ల శ్రీనివాసరావు, కలిగొట్ల.బానోజిరావు, శంకర్, ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

## కెజీబీవీ విద్యార్థులకు అస్వస్థత

విజయనగరం: జిల్లాలోని మెంటాడ మండలం కెజిబివీ పాఠశాలలో ఉడకని అన్నంతో ఆయిల్ ఫుడ్ పెట్టడంతో ఆదివారం ఆకస్మాత్‌గా 16 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైయ్యారు. శనివారం అన్నంతో పాటు పప్పు ఇచ్చారు. అరటికాయ కూర, ఆదివారం ఉదయం పూరి, మధ్యాహనం అన్నంతో పాటు రసం, కోడిమాంసం తిన్నారు. కాసేపటికే విద్యార్థులకు వాంతులు వచ్చాయి. ప్రత్యేక అధికారి ప్రమీలాదేవి స్థానిక పిహెచ్‌సి కేంద్రానికి విద్యారులను చికిత్సకై తరలించారు. వైద్యాధికారి శృతి వెంటనే చికిత్స ప్రారంభించారు. దాంతో కొంతమంది వెంటనే కోలు కున్నారు. మరికొందరు చికిత్సలో ఉన్నారు.

## ఏపియుడబ్ల్యుజె నూతన కార్యవర్గ ఎంపిక

విజయనగరం: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్న లిస్టు సంఘం (ఏపియుడబ్ల్యుజె) నూతన కార్యవర్గం ఎన్నికలు జిల్లాలోని సాలూరు పట్టణంలో సెయింట్ లూథరిన్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం జరిగాయి. ముందుగా సంఘం 25వ మహా సభను పాత్రికేయులు నిర్వహించారు. ప్రతినిధులుగా ఎమ్మెల్యే భంజదేవ్, పీడిక రాజన్న దొర, ఎంఎల్‌సి సంధ్యారాణి,సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, అప్నా అధ్యక్షులు నల్లి ధర్మారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిమిలి అచ్యుతరావు, కార్యదర్శి శివ జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వ అలసత్వం పై ప్రసంగించారు. అనంతరం జిల్లా కార్యవర్గ ఎన్నికల ఎన్నికల అధికారి వేదుల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగాయి. జిల్లాలో 398 ఓటర్లు ఉండగా 199పోలింగ్‌లో పాల్గొన్నారు. అధ్యక్ష బరిలో ఉన్న జర్జాపు శేషగిరి 90 ఓటర్లుతో ఎన్నికయ్యారు. ప్రత్యర్ధి పాత్రోకు 25 ఓట్లు వచ్చాయి.

**DOCUMENT MISSING**

**I, G.S.Raju,**
S/o.Appalaraju (late)
Managing Partner,
Creative Engineering Constructions,
lost our original **Retirement Cum Reconstituted Partnership Deed** on 4th March 2019 while travelling by our office bearer from office to Ushodaya Junction for making xerox copies.If anybody found please inform to below address

**# 1-113-20/1, Plot No.165 /166, Sector-8, MVP Colony, VSP-17.**
**9246618438**

## రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులు

విశాఖపట్నం : రిపబ్లికన్ పార్టీ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోని లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్లా వరప్రసాద్ తమ పార్టీ నాయకులు సుంకర కుమార్ బాబు, గంజి పూర్ణిమ, మురార్జీ రాజులతో కలిసి అభ్యర్థుల జాబితా ప్రకటిం చారు. వైజాగ్ పార్లమెంటరీ అభ్యర్థిగా పి.రాజశేఖర్, అనకాపల్లి అభ్యర్థిగా రాజగిరి ఉదయ్‌గిరి, విశాఖ ఉత్తరం అప్పారావు చిట్టిబాబు తదితరులు.

# ప్రశంసలు అందుకున్న కూచిపూడి నృత్యప్రదర్శన




విశాఖపట్నం : దేవాదాయ, ధర్మాదాయ శాఖ శ్రీ వరాహలక్ష్మి నృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో కృష్ణాపురం గోశాలలో నిర్వ హిస్తున్న ఇష్టి యాగాలు నిర్వహిస్తున్న సందర్భంలో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా చందనా డాన్స్ అకాడమీ సంస్థ ఆధ్వ ర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన మా సంస్థచే నిర్వహించినాము. నృత్య దర్శకురాలు, సంస్థ వ్యవస్థాపకురాలు కూచిపూడి నాగ చందన సారథ్యంలో 15 మంది శిష్యులు అన్న మాచార్య సంకీ ర్తనలు, తరంగాలు, శ్రీ నారసింహఅవతార వైభవం వంటి అంశా లపై నృత్య ప్రదర్శన నిర్వహించినాము. చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకోవడమే కాకుండా ప్రశంసలను అందుకుంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం స్థానాచార్యులు టి.రాజగోపాలస్వామి, ఎ.ఇ.ఓ పి.రాంబాబు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్, సంస్థ నృత్య దర్శకు రాలు కూచిపూడి నాగ చందన, దేవస్థానం అధికారులు, సిబ్బంది, అర్చక బృందం తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను ఎదుటివారితో పోల్చకండి



విశాఖపట్నం : తమ పిల్లలను ఏ రంగంలోని ఎదుటివారితో పోల్చి వారి మనసులను చిన్నబుచ్చేలా చేయొద్దని పిల్లల న్యూరోసైకియాట్రిస్ట్ డాక్టర్ బి.రమేష్‌బాబు అన్నారు. ఛైల్డ్ రైట్స్ ఫోరం ఎంవిపి కాలనీ, ఫిషర్‌మెన్ కాలనీ కమ్యూనిటీ హాలులో సోమవారం పదవతరగతి పరీక్షల్లో ఒత్తిడి తగ్గించడానికి తల్లిదండ్రుల పాత్రపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఛైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో మానసిక సృజనాత్మకతను పెంచి వారిలో అన్ని విధాలా మానసిక సామ ర్థ్యాలను పెంచేందుకు ఫోరం తరపున తమ సహాయ సహకారాలను ఎప్పుడూ బాలలకు అందిస్తూనే వుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జివి యంసి, యు.సి.డి. విభాగం సి.డి.సి. కె.వి.పుణ్యవతి, ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి జె.వి.కుమార్, కార్యదర్శి కె.ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు తిర్లంగి హరి, ఎస్‌హెచ్‌జె సభ్యులు కె.దాసమ్మ, ఎ.శ్రీదేవి, ఎం.ఉషాకుమారి, ఎస్.వెంకట లక్ష్మి, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైసీపీలోకి పలువురు నేతలు

**- శివశక్తి నగర్ నుండి అవంతి ఇంటికి వరకు బైక్ ర్యాలీ**
**- ఊపందుకున్న వలసలు - వైకాపాలో 200 మంది చేరిక**



మధురవాడ : జివిఎంసి ఐదో వార్డు పరిధి శివశక్తి నగర్ నుండి బగాది లక్ష్మణరావు, తాటితురి సంతోష్ కుమార్ ల ఆధ్వర్యంలో వంద బైకులతో ర్యాలీగా వెళ్లి అవంతి పిలుపు మేరకు వైకాపా పార్టీలో చేరారు ఈ సందర్భంగా భీమిలి సమన్వకర్త అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో భీమిలిలో ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో నాకు అన్ని పార్టీల నేతలతో సత్సంబంధాలు ఉన్నాయని అందులో భాగంగానే నేడు ఆయా ప్రాంతాల నుండి నేతలు వైకాపా లోకి చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.

గతంలో పార్టీలకు అతీతంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ఎంతో కృషి చేశామని దాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైకాపాని గెలి



పించి మరింత అభివృద్ధికి తోడ్ప డాలని కోరారు. ఈ కార్య క్రమంలో గురు విల్లి రమణ, అన్నెపు రాము, అన్నెపు అన్నం నాయుడు, గురు విల్లి రంగారావు, పేడాడ వెంకటరావు తది తరులు పాల్గొన్నారు.

# కొండపాలెంలో పోషణ అభినయ ర్యాలీ

రోలుగుంట : మండలంలోన కొండపాలెం గ్రామంలో అంగన్వాడీ, ఆశ కార్యకర్తల ఆధ్వర్యంలో సోమవారం పోషణ అభి నయ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త పిల్లా లక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో ప్రతీ ఏడాది ఎండ తీవ్రత నుండి తట్టుకోవాలంటే ఒఆర్ఎస్ ప్యాకెట్ల వినియో గించు కోవాలన్నారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లు ఏవిధంగా వినియో గించు కోవాలో అందరికి అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడీ కార్యకర్త కె.సత్యవతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వచ్చాడు భాస్కర్.. తెంచాడు క్యాడర్

**- పరుచూరి చేరికతో అనకాపల్లి జనసేనలో గ్రూపులు - దెబ్బతింటున్న పార్టీ ప్రతిష్ట**
**- ఇంకా క్లారిటీ ఇవ్వని సీతారాం - పార్టీ సిద్ధాంతానికి విరుద్ధంగా యువతకు ప్రలోభాలు**



అనకాపల్లి : జనసేన పార్టీలో తాజాగా చేరిన భూ బకాసురుడిగా పేరు గాంచిన పరుచూరి భాస్కరరావు జనసేన పార్టీలో చేరడంతో ఆ పార్టీలో చీలికలు ఏర్పడ్డాయి. ఇంత వరకు ఏకతాటి మీద ముందుకు సాగుతున్న జనసేన పార్టీలో కొన్ని సందర్భాల్లో అంతరాలు వచ్చినా ఏ రోజూ దాని ప్రభావం పార్టీపై పడకుండా సీతారాం జాగ్రత్త పడేవారు. అందుకే అరమరికలు బయటకు కనిపించేవి కావు. కానీ భాస్కర్ చేరాక పార్టీ క్యాడర్ ను విడదీసి అందులో నుంచి తన సొంత క్యాడర్ ను ఏర్పాటు చేసుకోవడమే లక్ష్యంగా పరుచూరి ప్రయత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే జనసేన పార్టీ టిక్కెట్ కేటాయింపు విషయమై ఇంత వరకూ కొణతాల సీతారాం ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. నిజానికి పరుచూరి భాస్కరరావు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అనకాపల్లి రాజకీయ ప్రతిష్ట దెబ్బ తీసే విధంగా రాజకీయాలు చేసారనేది పలువురి ఆరోపణ. ఇతను ప్రస్తుత మంత్రి గంటా శ్రీనివాసరావు అనకాపల్లి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన తర్వాత షాడో మంత్రిగా చెలరేగిపోయిన విషయం తెలిసిందే. తర్వాత గంటా భీమిలి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జిగా చేయని భూ దందా లేదు. గంటా ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆఫీసు ప్రహరీ కూలిపోతే దాని పునర్నిర్మాణానికి అవసరమైన 75 వేల రూపాయలు తన అనుచరుడు వద్ద అప్పుగా తీసుకున్న వ్యక్తి ఈ రోజు అనకాపల్లి ఎమ్మెల్యేగా పోటీ చేసే స్థాయికి ఆర్థికంగా ఎలా ఎదిగాడనేదే అందరి ప్రశ్న. అన్న గంటా చాటున ఉండగా పీఆర్పీ, టీడీపీలో చక్రం తిప్పి కావాల్సింది దండుకున్న భాస్కర్, స్వయం ప్రతిపత్తి కోరుకునే సమయంలో ఏ పార్టీ అవకాశం ఇవ్వకపోవడంతో పాత పరిచయాలను ఉపయోగిం చుకుని ఎలాగోలా మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. ఆ రోజు మొదలు నిరంతరం అప్పటికే బలం పుంజుకుంటున్న జనసేన పార్టీని తిడుతూ యువతకు మద్యం, డబ్బు ఎరగా చూపి కాంగ్రెస్ కండువాలు కప్పి తన ప్రచారానికి వినియో గించుకున్నారు. అయితే ఇతని చేష్టలు నచ్చని కొద్ది పాటి కాంగ్రెస్ క్యాడర్ కూడా అతనిని వ్యతిరేకించింది.

దాంతో కాని నియోజకవర్గంలో వ్యతిరేకత తట్టుకోలేక భాస్కర్ కొన్నాళ్లు అనకాపల్లిలో కనిపించలేదు. తర్వాత మళ్లీ సర్దుకుని నిన్న మొన్నటి వరకు, అంతెందుంకు జనసేన పార్టీలో చేరడానికి కొన్ని గంటల ముందు వరకూ కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ఎంతో మందిని ఆ పార్టీలో చేర్పించారు. ఉన్న ట్టుండి రాజకీయ విలువలు దిగజారుస్తూ జనసేన పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకోగా దానిని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆమోదించింది ఆహ్వానించడం అనూహ్యం. అయితే పార్టీలో చేరిన సీతారాం ఆధ్వర్యంలో అప్పటికే ఎంతో బలో పేతమైన ఆ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయడం మానేసి వర్గాలు సృష్టించడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా పార్టీ అధిష్ఠానం అనకాపల్లి పరిస్థితులపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని, పార్టీ ప్రతిష్ట కాపాడాలని జనసైనికులు కోరుతున్నారు.

## గ్రామీణ వైద్యులను, వారి సేవలను గుర్తించాలి

భీమునిపట్నం: గ్రామీణ వైద్యులను,వారు అందించే సేవలను గుర్తించి తమను ఆదుకోవాలనీ ఎ.పి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజా సిద్దార్ధ డిమాండ్ చేసారు. అనుభవ వైద్యుల సంఘాల సమైక్య ఆంధ్రప్రదేశ్ లీడర్స్ ఆధ్వర్యంలో ఆనందపురంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా ఆర్.ఎం.పి,పి.ఎం.పి వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లోను,మురికివాడల్లోను పేద,మద్య తరగతి ప్రజలకు వైద్యాన్ని అందిస్తూ జీవనం సాగిస్తున్నారనీ తెలిపారు. అయితే సమాజం మమ్మల్ని గుర్తించిందనీ,ప్రభుత్వం మాత్రం మమ్మల్ని గుర్తించడంలేదనీ ఆవేదన వ్యక్తంచేశారు. అంతే కాకుండా మమ్మల్ని నకిలీ వైద్యులు గాను,అర్హత లేని వారిగానే ముద్ర వేసి నట్లు తెలిపారు. 2008ల దావంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం తమ గుర్తింపు కోసం 429 జీ.వో ఇచ్చిందనీ,అయితే 2012లో అప్పటి ప్రభుత్వం నిలుపుదల చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ఈ వృత్తిని నమ్ముకున్న. సుమారు 46వేల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జోనల్ అధ్యక్షులు జంగం జోషి, జోనల్ కార్యదర్శి ఐ.గోపాలరావు, ఉత్తరాంధ్ర, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల గ్రామీణ వైద్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా 10వతరగతి పరీక్షలు



భీమునిపట్నం : 10వతరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. సోమవారం మొదటి రోజు తెలుగు పేపర్ 1 పరీక్ష భీమిలి, తగరపు వలస లలోఆయా పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా జరిగింది. ఇందుకు గాను భీమిలిలో 7,తగరపువలస లో 3పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. విద్యార్థిని, విద్యార్థులు పరీక్షా సమయానికి గంట ముందుగానే ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకుని తమ యొక్క హాల్ టిక్కెట్ నంబర్ ను చూసుకుని నిర్ణీత స్థలానికి చేరుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించారు.

## రామకృష్ణారెడ్డిని సత్కరించిన తిప్పల నాగిరెడ్డి



గాజువాక : గాజువాక నియోజకవర్గంలో వైఎస్ఆర్ పార్టీ ఇన్‌చార్జ్‌గా రామకృష్ణారెడ్డిని వైఎస్ఆర్‌సిపి కార్యకర్త తిప్పల నాగిరెడ్డి అభినందించారు. గాజువాక వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సన్మాన కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. గాజువాక నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించి, బాధ్యతలు అప్పగించిన వైఎస్ జగన్మోహనరెడ్డికి ముందుగా ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే పార్టీ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పని చేసి బూత్ కమిటీల ద్వారా వార్డు అభ్యర్థులు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. పార్టీ గెలుపు కోసం తమ వంతు సహకారాన్ని అందిస్తానని, ప్రజలంతా ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగన్మోహనరెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం పార్టీ సిద్ధాంతాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరదేశి, గండ్రెడ్డి రామునాయుడు, మద్ది శంకర్‌రెడ్డి, రాజాన వెంకటరావు, రెడ్డి జగన్నాదం, రమణ, మదీనా భాషా, నక్క రమణబాబు, గొంతిన చైతన్య, బొడ్డు గోవింద్, నూకరాజు, సిరసపల్లి వరహాలు సంగ్రాన సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకగా వికారి నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ



యలమంచిలి : స్థానిక గౌడ జోగమాంబ స్మారక వేదపాఠశాలలో గాయత్రి సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యాంలో శ్రీ వికారినామ సంవత్సర పంచంగం పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు ఆడారి ఆనంద్ కుమార్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆడారి శ్రీథర్ (చిన్న), సర్పంచుల సంఘ మాజీ అధ్యక్షులు దిన్‌బాబు, వేదపాఠశాల ఛైర్మన్ చంద్రమౌళి సోమేశ్వరరావు, గోశాల ఛైర్మన్ రచకొండ పట్టభిరామయ్య, సాంబమూర్తి, పట్టణ బ్రాహ్మణ సంఘ కార్యదర్శి మూర్తి, పాఠశాల ప్రధాన కార్యదర్శి పెద్దింటి సూర్యనారాయణ, ఆర్.బి.ఎస్ నాయకులు రాచకొండ శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి సిఐ విజయ్‌నాథ్

యలమంచిలి : ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రచారం చేస్తు యలమంచిలి పోలీస్, సీఆర్‌పీఎఫ్ సోమవారం కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ విజయ్‌నాథ్ మరియు డిఎస్‌పి రాజంద్రప్రసాద్ మాట్లాడుతూ ఓటర్లును బెదిరించినా, డబ్బు, మద్యం వంటివి ఇచ్చి తమ వైపు తిపుకోవాలని ప్రయత్నిస్తే కటకటాలు పాలవుతారని హెచ్చరించారు. పూర్తి స్వేచ్ఛ స్వాతంత్రంతో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు, ఈ కవాత్ యలమంచిలి పాత జాతీయ రహదారి నుండి మెయిన్ రోడ్డు, రైల్వేస్టేషన్ వరకు జరిగింది. యలమంచిలి సిఐ విజయ్‌నాథ్ పర్యావేక్షణలో నాలుగు మాండలాల ఎస్ఐలు నారాయణరావు, సంతోష్, చక్రధర్ సారథ్యంలో కవాత్ జరిగింది.

# పర్రికర్ మృతికి పలువురి సంతాపం

## ముఖ్యమంత్రి మనోహర్ పర్రికర్ మృతికి - సంతాపం తెలిపిన మంత్రివర్గం
## - మంత్రివర్గం రెండు నిమిషాల సేపు మౌనం - మొదలైన పారికర్ అంతిమయాత్ర
## ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం



పణజీ : ముఖ్యమంత్రి మనోహర్ మృతికి గోవా లోని పణజీలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం సంతాపాన్ని వ్యక్తం చేసింది. కీర్తి శేషులు మనోహర్ పర్రికర్ జ్ఞాపకార్థం మంత్రివర్గం రెండు నిమిషాల సేపు మౌనాన్ని పాటించింది.

కేంద్ర ప్రభుత్వం మనోహర్ పర్రికర్ స్మారకార్థం ఈ దిగువ న పేర్కొన్న విధంగా ఒక సంతాప తీర్మానానికి సైతం ఆమోద ముద్ర వేసింది:

గోవాలోని మాపుసా లో 1955వ సంవత్సరం డిసెంబర్ 13న జన్మించిన పర్రికర్, మడ్‌గావ్‌లోని లాయోలా పాఠశాలలో విద్యను అభ్యసించారు. ఆ తరువాత 1978వ సంవత్సరంలో ముంబయి లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో మెటలర్జికల్ ఇంజీనియరింగ్ విభాగంలో పట్టభద్రుడయ్యారు. రాజకీయాలలోకి ప్రవేశించేకన్నా ముందు మనోహర్ పర్రికర్ చిన్న వయస్సులో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) సభ్యుడై, తన విద్యాభ్యాసం ఆఖరు సంవత్సరాలలో ఒక ముఖ్య శిక్షక్‌గా ఎదిగారు. ఐఐటిలో పట్టభద్రుడైన అనంతరం మాపుసాలో ఆర్‌ఎస్‌ఎస్ లో పని చేయడాన్ని పునః ప్రారంభించి, 26వ ఏట సంఘ్ చాలక్ అయ్యారు.

"గోవా ముఖ్యమంత్రి మనోహర్ పర్రికర్ 2019వ సంవత్సరం మార్చి మాసం 17వ తేదీన గోవాలోని పణజీలో మృతి చెందడం పట్ల మంత్రివర్గం ప్రగాఢ దుఃఖాన్ని వ్యక్తం చేసింది. ఆయన మరణంతో దేశం ఒక చిరకాలానుభవం కలిగిన, ప్రముఖ నాయకుడిని కోల్పోయింది. సామాన్యుల ముఖ్యమంత్రి అని ఆయనను ప్రేమగా పిలుచుకొనే వారు.

భారతీయ జనతా పార్టీ (బిజెపి) సభ్యుడిగా పర్రికర్ 1994వ సంవత్సరంలో గోవా విధాన సభకు ఎన్నికయ్యారు. ఆయన 2000వ సంవత్సరం అక్టోబర్ 24వ తేదీన మొట్టమొదటిసారిగా గోవాకు ముఖ్యమంత్రి అయ్యారు. 2002వ సంవత్సరం ఫిబ్రవరి 27వ తేదీ వరకు ఆ పదవి లో కొనసాగారు. ఆయన 2002వ సంవత్సరం జూన్ 3వ తేదీన ముఖ్యమంత్రి పదవికి తిరిగి ఎన్నికై, 2005వ సంవత్సరం ఫిబ్రవరి 2వ తేదీ వరకు సేవలు అందించారు. 2012వ సంవత్సరం మార్చి 9వ తేదీన ఆయన మూడో సారి గోవా కు ముఖ్యమంత్రి అయ్యి, ఆ పదవి లో 2014వ సంవత్సరం నవంబర్ 8వ తేదీ వరకు కొనసాగారు. 2014వ సంవత్సరం నవంబర్ 9వ తేదీన శ్రీ పర్రికర్ రక్షణ శాఖ కేంద్ర మంత్రి పదవికి ఎంపికై, 2017వ సంవత్సరం మార్చి నెల 13వ తేదీ వరకు ఆ పదవీ బాధ్యతలను నిర్వహించారు. 2017వ సంవత్సరం మార్చి 14వ తేదీ నాడు మళ్ళీ గోవా ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేశారు.

పర్రికర్‌ను ఆయన సీదాసాదా తనానికి మరియు ఒక చక్కని పరిపాలకుని గా శక్తియుక్తులు ప్రదర్శించినందుకు గుర్తు పెట్టుకోవడం జరుగుతుంది. ఆధునిక గోవా నిర్మాణం లో, భారతదేశ సాయుధ బలగాల ఆధునికీకరణ కు, అలాగే మాజీ సైనికోద్యోగుల జీవనాన్ని మెరుగు పరచేందుకు ఆయన అందించిన తోడ్పాటు ఎన్నటికీ మరపురానిదే కానుంది.

పర్రికర్‌కు ఐఐటి ముంబయి ద్వారా 2001వ సంవత్సరంలో 'ప్రముఖ పూర్వ విద్యార్థి పురస్కారం' ప్రదానం చేయడమైంది. అలాగే, 2018వ సంవత్సరంలో గోవా లోని నేశనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆయన కు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. అదే సంవత్సరం లో డాక్టర్ ఎస్.పి. ముఖర్జీ పురస్కారం ఆయనను వరించింది. మరెన్నో పురస్కారాల ను కూడా ఆయన అందుకొన్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు.

పర్రికర్ కుటుంబ సభ్యులకు, గోవా ప్రజలకు ప్రభుత్వం పక్షాన మరియు యావత్తు దేశ ప్రజల తరఫు న మంత్రివర్గం తన హృదయ పూర్వక సంతాపాన్ని వ్యక్తం చేస్తోంది."

***పర్రికర్ కన్నుమూత పట్ల ప్రధాని సంతాపం***

గోవా ముఖ్యమంత్రి మనోహర్ పర్రికర్ కన్నుమూత పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మనోహర్ పర్రికర్ ఒక సాటి లేని నాయకుడు. ఒక సిసలైన దేశ భక్తుడు మరియు అసాధారణమైనటు వంటి పరిపాలకుడు అయిన ఆయన ను అందరూ అభిమానించే వారు. దేశ ప్రజలకు ఆయన చేసిన నిష్కళంక సేవను తరాల తరబడి స్మరించుకొంటారు. ఆయన మృతి ప్రగాఢ దుఃఖాన్ని కలిగించేటటు వంటిది. ఆయన కుటుంబానికి మరియు మద్ధతుదారులకు ఇదే నా సంతాపం. ఓం శాంతి.

ఆధునిక గోవా యొక్క శిల్పి మనోహర్ పర్రికర్. ఆయన స్నేహ పూర్వక వ్యక్తిత్వం మరియు అందరికీ అందుబాటులో ఉండే స్వభావాల కారణంగా ఆయన కొన్ని సంవత్సరాల పాటు రాష్ట్రాని కి అభిమాన పాత్రుడైన నాయకుడుగా ఉండిపోయారు. ఆయన అనుసరించిన ప్రజానుకూల విధానాలు గోవా విశిష్ట పురోగతి శిఖరాలను అందుకొనేటట్లు చేశాయి.

మనోహర్ పర్రికర్ మన రక్షణ మంత్రిగా పని చేసినందుకు భారతదేశం ఆయనకు ఎల్లప్పటికీ రుణపడిపోతుంది. ఆయన హయాంలో, భారతదేశ భద్రత సామర్థ్యం పెరిగేటటువంటి, రక్షణ రంగంలో దేశీయ ఉత్పత్తికి ఉత్తేజం లభించేటటువంటి మరియు మాజీ సైనికోద్యోగుల జీవితాలు మెరుగు పడేటటువంటి పలు నిర్ణయాలను దేశ ప్రజలు వీక్షించారు" అని ఒక సందేశంలో ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

***మొదలైన పారికర్ అంతిమయాత్ర***

అనారోగ్యంతో కన్నుమూసిన గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ పార్థివదేహానికి సోమవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో పారికర్ అంతిమయాత్ర ప్రారంభమైంది. వేలాది మంది కార్యకర్తలు, అభిమానుల అశ్రు నయనాల మధ్య అంతిమయాత్ర కొనసాగుతోంది. మిరామర్ బీచ్‌లో గోవా తొలి ముఖ్యమంత్రి దయానంద్ బండోద్కర్ స్మారకం పక్కనే పారికర్ అంతిమ సంస్కారాలు సైనిక లాంఛనాలతో జరుగుతాయి. ఇప్పటికే భాజపా అధ్యక్షుడు అమిత్ షా, భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు మిరామర్ బీచ్‌కు చేరుకున్నారు. అంతకుముందు కాలా అకాడమీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు నితిన్ గడ్కరీ, స్మృతి ఇరానీ, నిర్మలా సీతారామన్ పారికర్ భౌతికకాయం వద్ద నివాళు లర్పించారు. ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. నా స్నేహితుడు పారికర్‌కు అంజలి ఘటించాను. ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి అని మోదీ ట్వీట్ చేశారు.

# కాట్రేనికోన లో వైసీపి పార్టీ కార్యాలయం ప్రారంభం

కాట్రేనికోన : కాట్రేనికోన మండలం కాట్రేనికోన గేటు సెంటర్ పరిధి ఉప్పకాలువ వద్ద వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయం సోమవారం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ముమ్మిడివరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నాడ సతీష్ కుమార్ ప్రారంభించారు. అనంతరం కాట్రేనికోన మండలం గచ్చకాయలపోర గ్రామంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, పొన్నాడ సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గచ్చకాయలపోర గ్రామంలో పొన్నాడ సతీష్ కుమార్ కు ప్రజలు స్వాగతం పలికారు. పొన్నాడ సతీష్ కుమార్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తమకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ పక్కా గృహాలు నిర్మించుకునే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు అర్హులైన వారికి అందేలా చర్యలు తీసుకుంటామని తమ ప్రభుత్వంలో ఎవరికీ అన్యాయం జరగదని ప్రజలు తమ ను ఆశీర్వదించాలని పొన్నాడ సతీష్ కుమార్ కోరారు.

# విటిఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం



అన్నవరం..... తూ.గో.జిల్లా శంఖవరం దళిత వాడాలో ఇటీవల చనిపోయిన నడిపల్లి ధర్మరాజు గారి కుటుంబాన్ని సోమవారం తెలుగుదేశం పార్టీ ఎస్సీ విభాగం నాయకులూ పరామర్శించారు.ఈ సందర్భంగా శ్రీ వరుపుల రాజా గారి ఆధ్వర్యంలో నడుస్తున్న వరుపుల తమ్మారావు ఫౌండేషన్ ధ్వారా పర్వత సురేష్ సహకారంతో బాధిత కుటుంబానికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ఎస్సీ విభాగం నాయకులూ రాజాల చిట్టిబాబు మరియు సరమర్ల మధుబాబు, బందీల పాపారావు. గుద్దటి నాగేశ్వరావు, చావల నూకరాజు గొల్తి జాన్ ,కారకటి నాగేశ్వరరావు, చింతపల్లి ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గం వై.ఎస్ ఆర్. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అవంతి శ్రీనివాస్‌ని పట్టణ అధ్యక్షుడు అక్కర మాని వెంకటరావుని భీమిలి పట్టణ ప్రధాన కార్యదర్శి, జీరు వెంకటరెడ్డి, యూత్ అధ్యక్షుడు బింగి హరి కిరణ్ రెడ్డి , గజమాలతో అవంతి అఫీస్‌లో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ కరుణాకర్ రెడ్డి, అక్కరమాని మంగారాజు, అల్లిపల్లి నర్సింగరావు, ఉప్పాడ నాగేశ్వరరావు, జీరు సుజాత,పందిరి విజయ్, పిన్నింటి యర్రయ్య రెడ్డి, కాసరాపు యల్లాజి, మారుపల్లి రాము, నీలపు రామిరెడ్డి, దుంప సాయి రెడ్డి, సరగడ శివారెడ్డి, జీరు భారతి రెడ్డి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 49 వ వార్డు లో నవరత్న కరపత్రాలు పంపిణీ



ములగాడ: వైయస్సార్ వైయస్సార్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలందరికీ పండగ అని జగన్ తోనే మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలుగుదేశం పార్టీ ఎత్తుగడలు వేసినా రానున్న ఎన్నికల్లో పార్టీకి ఓటమి తప్పదని వార్డు అధ్యక్షులు పిలక రామ్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. వార్డులో నవరత్నాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఉద్దేశంతో ఇంటింటా నవరత్న కరపత్రాలను పంపిణీ చేశారు రానున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని నవరత్నాల గురించి స్థానిక ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు పిలా అనంత్ కామేశ్వరరావు యూత్ సభ్యులు నాగరాజు జగన్ నరేష్ మసినమ్మ సునీత దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# ముత్తంశెట్టి రాజకీయం రసవత్తరం..

- భీమిలి రాజకీయం గరం గరం.
- అవంతి రాకతో వైకాపా శ్రేణుల్లో ఉత్సహం
- వైకాపా గూటికి భారీగా వలసలు
- ప్రత్యర్థి పార్టీకి వణుకు పుట్టిస్తున్న ముత్తం ప్రచార సరళి
- ఉత్కంఠగా మారుతున్న భీమిలి రాజకీయాలు
- వైకాపా నుండి ముత్తంశెట్టి నామినేషన్
- టీడీపీ శిబిరంలో నిరాశ ఛాయలు



మధురవాడః టీడీపీపై తిరుగుబాటు జెండా ఎగురవేసి వైస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసురావు తాను గతంలో ప్రాతినిధ్యం వహించిన భీమిలీ అసెంబ్లీ నియోజకవర్గంలో వైకాపా విజయపతాకం ఎగరవేయడానికి ఎంతో ఉత్సహంగా పనిచేస్తున్నారు. అవంతి తొలిసారిగా భీమిలీ ఎమ్మెల్యేగా పోటీ చేసి మంచి మెజార్టీతో గెలుపొందారు గత సార్వత్రిక ఎన్నికల్లో అనకాపల్లి లోకసభ నుంచి అత్యధిక మెజారిటీతో గెలిచి తన సత్తాను నిరూపించుకున్నారు. ఉత్తరాంధ్ర ప్రయోజనాలు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్ తదితర అంశాలపై పోరాటం సాగించి ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. రాజకీయాలకు అతీతంగా ఆయన ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇచ్చారు. ఈ తరుణంలో టీడీపీ పార్టీ ఆయన్ని అణగ దొక్కడనికి ప్రయత్నం చేసింది.ఆయనకు మంచి ప్రజాదరణ లభించడంతో ఓర్వలేకపోయింది దీంతో అవంతి టిడిపి వీడి వైసీపీలో చేరారు, భీమిలిలో ఇప్పటి వరకు ప్రాతినిధ్యం వహించిన గంటా శ్రీనివాసరావు అతను అనుచర నాయకులు అవినీతి అక్రమాలు, స్వార్థ స్వప్రయోజనాలు మూలంగా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ముత్తంశెట్టి శ్రీనువాసు లాంటి మంచి నాయకుడు రావాలని కోరుకుంటున్నారు. ప్రస్తుతం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా ముత్తంశెట్టి శ్రీనువాసు రావు రావడంతో తెలుగుదేశం పార్టీలో గుబులు రేపుతుంది.

భీమిలీల్లో సరికొత్త రాజకీయ ముఖ చిత్రం..

సార్వత్రిక ఎన్నికల కాలం దగ్గర పడుతున్న సమయంలో విశాఖలో ముఖ్యమైన నియోజకవర్గం భీమిలీలో రోజురోజుకూ రాజకీయ ముఖచిత్రం ఎంతో ప్రాముఖ్యం సంతరించుకుంది. భీమిలీ నియోజకవర్గంలో మహామహులు శాసనసభ ఎన్నికల్లో నిలబడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా విశాఖతో పాటు విజయనగరానికి చెందిన పార్లమెంట్ ఓటర్లు కూడా ఈ భీమిలీ నియోజక వర్గంలో ఉన్నారు. రెండు పార్లమెంట్ స్థానాలు కూడా ఇక్కడ ఓటర్లు ప్రభావితం చేస్తున్నారు. రాజకీయల్లో ఎన్టీఆర్ ప్రభంజనం రావడంతో కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న భీమిలీ తెలుగుదేశం పార్టీ వశమైంది. ఇక్కడ ఎమ్మెల్యేగా గతంలో గెలిచిన అప్పల నరసింహారాజు మంత్రిగా కొనసాగారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి రింగ్ మాస్టర్‌గా ఉన్న గంటా శ్రీనివాసరావు కూడా చంద్రబాబు క్యాబినెట్‌లో రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచిన అవంతి శ్రీనివాసరావు తనదైన ముద్రను ప్రజల్లో చిరస్థాయిగా వేశారు. ఈ నియోజకవర్గంలో గంటా శ్రీనివాసరావు గెలవడానికి సహకరించారు. టీడీపీ పార్టీ అధిష్టానం ఆదేశాలు మేరకు అనకాపల్లిలో ఎంపీగా పోటీ చేసి తన సత్తాను చాటిచెప్పారు. ఇటీవలే ఎంపీ ముత్తంశెట్టి వైకాపా తీర్థం పుచ్చుకున్నాక భీమిలి రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. మరో నెల రోజుల్లో ఎన్నికల్లో ఆరు నూరైన భీమిలీ నియోజకవర్గం అసెంబ్లీకి పోటీకి కృత నిశ్చయంతో ఉన్నారు. ప్రస్తుతం టిడిపి పార్టీ శ్రేణుల్లో, భీమిలీ నియోజక ప్రజల్లో మంత్రి గంటా శ్రీనివాసరావుపై కొంత వ్యతిరేకత రావడంతో టీడీపీ అధినాయకుడు చంద్రబాబు నాయుడు గంటాను విశాఖ ఉత్తర నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించారు. ఇప్పటికే భీమిలి నియోజకవర్గంలో అవంతి గెలుపు ఖాయమని వైకాపా పార్టీ శ్రేణుల్లో ఉత్సహం కనిపిస్తుంది. ఇలా చూస్తుంటే అవంతి భీమిలీ రాజకీయాన్ని రసవత్తరంగా మార్చారని టీడీపీ నాయకులే గుసగుసలాడుతున్నారు.

అవంతి రాకతో వైకాపా శ్రేణుల్లో ఉత్సాహం...

వైకాపా అధ్యక్షుడు, రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ పాదయాత్ర సమయంలో భీమిలి సమన్వయకర్తగా ఉన్న అక్కరమాని విజయనిర్మల పార్టీని భీమిలీ నియోజకవర్గంలో బలోపేతానికి కృషి చేశారు. ఇటీవల మారిన రాజకీయ సమీకరణాల కారణంగా భీమిలి ప్రజలతో గతంలో పరిచయాలు ఉన్న అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు టీడీపీకి, లోక్‌సభకు రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరడంతో ఆయనను భీమిలి సమన్వయకర్తగా వైకాపా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి నియమించారు. ఆయన రాకతో భీమిలిలో వైఎస్సార్‌సీపీకి మరింత బలం చేకూరినట్టయింది. టీడీపీ కాంగ్రెస్‌లకు చెందిన వారే కాకుండా, తటస్థులు కూడా వైఎస్సార్ సీపీలోకి భారీగా వలసలు జోరు పెరిగింది. దీంతో చంద్రబాబు మదిలో కలవరం మొదలై భీమిలిలో ముత్తంశెట్టిని ఢీ కొట్టే అభ్యర్థి కోసం వెతుకులాటలో పడ్డారు. ఏది ఏమైనప్పటికీ భీమిలిలో వైఎస్సార్‌సీపీ గెలుపు కాయమేనని టీడీపీ నాయకులే స్వయంగా అంగీకరిస్తున్నారు. అయితే ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న గంటా శ్రీనివాసరావు ఉత్తర నియోజకవర్గంలోకి పోటీకి వెళ్ళిపోవడంతో కాపుల ఓట్లు కూడా ముత్తంశెట్టికి పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. యాదవుల ఓట్లు కూడా ముత్తంశెట్టికి ఎక్కవ శాతం పడే అవకాశాలు ఉన్నాయి వారిని కూడా మచ్చిక చేసుకుంటున్నారు. అన్ని కులాలను, వర్గాలను కలుపుకుంటూ గెలుపు కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు.

భీమిలీల్లో అవంతిపై టీడీపీ అభ్యర్థి కోసం కసరత్తు..

ప్రస్తుతం టీడీపీ అధిష్టానం భీమిలీల్లో ముత్తంశెట్టి శ్రీనువాసురావును ఎదురుకోవడానికి సరైన అభ్యర్థి కోసం కసరత్తు చేస్తోంది. కాపు సామాజిక వర్గం ముత్తంశెట్టికి చాలా అనుకూలంగా ఉంది. ఈ నేపథ్యంలో అదే సామాజిక వర్గం నుంచి ఒక అభ్యర్థిని రంగంలోకి దించేందుకు టీడీపీ అధినాయకత్వం మల్లగుల్లాలు పడుతున్నది. ఈ నియోజకవర్గంలో మంచి సత్సంబంధాలు ఉన్న ప్రముఖుల పేర్లను పరిశీలిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో కాపులు తర్వాత యాదవులు ఎక్కవ శాతం ఉండడంతో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనువాసురావు ను రంగంలో దింపేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. వైకాపా నుంచి టీడీపీలోకి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాం, టీడీపీ నాయకుడు కొరడా రాజుబాబు భీమిలీ సీటు కోసం తెగప్రయత్నాలు చేస్తున్నారు. వీరిద్దరూ కాపు సామాజిక వర్గానికే చెందిన వారే. వీరే కాకుండా టిడిపి పార్టీ లో ప్రముఖులుగా చలామణి అవుతున్న మాజీ కేంద్ర మంత్రి అశోకగజపతిరాజు కుమార్తె, ఎంవీవీఎస్ మూర్తి మనవడు భరత్ భీమిలీ స్థానం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు ప్రస్తుతం టీడీపీ అధిష్టానం పడుతున్న అవస్థలు చూస్తే జాలి వేస్తుంది మరోవైపు ఎన్నికల ముందే ప్రత్యర్థి పార్టీ నాయకులను,కార్యకర్తలను వైకాపాలో చేరుస్తూ ముత్తంశెట్టి శ్రీనువాసురావు వణుకు పుట్టిస్తున్నారు, రాజకీయాలతో నిమిత్తం లేకుండా నియోజకవర్గ ప్రజలు ఆయన వెంట కలిసి వస్తున్నారు.

# ఆర్‌కామ్‌కు బీఎస్ఎన్ఎల్ షాక్

**-రూ.700 కోట్ల బకాయిల వసూళ్లకు ఎన్‌సీఎల్‌టీకి వెళ్లాలని నిర్ణయం**






న్యూఢిల్లీ: మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా తయారైంది అనిల్ అంబానీ పరిస్థితి. అసలే ఎరిక్సన్ బకాయిల చెల్లింపునకు నానా తంటాలు పడుతున్న రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్)పై ప్రభుత్వ రంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ కూడా పోరాటానికి దిగుతున్నది మరి. తమకు రావాల్సిన దాదాపు రూ.700 కోట్ల బకాయిల వసూళ్లకు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)ను ఈ వారం బీఎస్ఎన్ఎల్ ఆశ్రయించనున్నది. ఈ మేరకు సంబంధిత అధికార వర్గాలు పీటీఐకి తెలిపాయి. బకాయిల చెల్లింపుల్లో విఫలమవడంతో ఇప్పటికే ఆర్‌కామ్ ఇచ్చిన సుమారు రూ.100 కోట్ల పూచీకత్తును బీఎస్ఎన్ఎల్ స్వాధీనం చేసుకున్నది. మిగతా మొత్తం కోసం ఈ ఏడాది జనవరి 4న బీఎస్ఎన్ఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అనుపమ్ శ్రీవాత్సవ.. ఆర్‌కామ్‌పై న్యాయపరమైన చర్యలను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఎన్‌సీఎల్‌టీలో వాదించేందుకు సింగ్ అండ్ కోహ్లీ న్యాయ సంస్థనూ బీఎస్ఎన్ఎల్ నియమించుకున్నది. అన్ని సర్కిల్ కార్యాలయాల నుంచి ఇన్వాయిస్‌ల వసూళ్ల కారణంగా ఇప్పటికే ఈ కేసు దాఖలు ఆలస్యమైందని సదరు వర్గాలు చెప్పాయి. ఎరిక్సన్ బకాయిల చెల్లింపు కేసులో సుప్రీం కోర్టు ఆర్‌కామ్‌కు ఇచ్చిన గడువు మంగళవారంతో ముగియనున్నది. ఎన్‌సీఎల్ఏటీ ముందు ఇరు సంస్థలు కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఈ రూ.550 కోట్ల బకాయిల కేసులో ఇంకా ఎరిక్సన్‌కు ఆర్‌కామ్ రూ.453 కోట్లను ఇవ్వాల్సి ఉన్నది. దీంతో ఈ మొత్తాన్ని నాలుగు వారాల్లోగా (మార్చి 19కల్లా) చెల్లించాలని ఆర్‌కామ్ అధినేత అనిల్ అంబానీని గత నెల అత్యున్నత న్యాయస్థానం ఆదేశించిన విషయం తెలిసిందే. ఈలోగా చెల్లించకపోతే మూడు నెలల జైలుశిక్ష తప్పదని అనిల్ అంబానీని సుప్రీం హెచ్చరించింది కూడా. ఈ కేసులో ఇప్పటికే ఎరిక్సన్‌కు ఆర్‌కామ్ రూ.118 కోట్లను చెల్లించగా, ఖాతాల్లో ఉన్న రూ.260 కోట్ల ఆదాయం పన్ను (ఐటీ) రిఫండ్స్ విడుదల కోసం అనిల్ అంబానీ శతవిధాలా ప్రయత్నిస్తున్నారు.

**దివాలా ప్రక్రియపై యూటర్న్**

అందుబాటులో నగదు నిల్వలున్నా.. అమ్ముకోవడానికి ఆస్తులున్నా.. కుదరకపోవడంతో అనిల్ అంబానీ చుట్టు ఉచ్చు బిగుసుకుంటున్నది. దీంతో దీనంతటికీ కారణమైన దివాలా ప్రక్రియపై ఆర్‌కామ్ యూటర్న్ తీసుకున్నది. ఈ మేరకు ఎన్‌సీఎల్ఏటీలో స్వచ్ఛందంగా ఓ పిటిషన్ కూడా వేసింది. దివాలా ప్రక్రియ నుంచి వైదొలిగితే ఆస్తులను అమ్ముకునైనా ఈ కష్టాలను గట్టెక్కవచ్చని ఆర్‌కామ్ భావిస్తున్నది. తమ ఖాతాల్లో రూ.260 కోట్ల నగదున్నా.. దివాలా ప్రక్రియలో ఉన్నందునే తీసుకోలేకపోతున్నది. ఈ నగదు విడుదలకు ఎస్‌బీఐ నేత ృత్వంలోని 37 మంది బ్యాంకర్లను ఆదేశించాలని ట్రిబ్యునల్‌లో ఇప్పటికే ఆర్‌కామ్ పిటిషన్ కూడా వేసిన సంగతి విదితమే.

అయితే బ్యాంకర్లు ఇందుకు ససేమిరా అంటున్నారు. ఈ క్రమంలో వచ్చే నెల 8కి ఈ కేసును ట్రిబ్యునల్ వాయిదా వేసింది. అయితే మంగళవారంతోనే సుప్రీం పెట్టిన గడువు తీరిపోతున్న క్రమంలో ఏం జరుగుతుందా? అన్న ఉత్కంఠ నెలకొన్నది.

# ఊగిసలాట తప్పదా..!

**-స్టాక్ మార్కెట్లకు ఫెడ్, ఎఫ్‌పీఐలు కీలకం**
**-రూపాయి, క్రూడాయిల్ ధరల శ్రేణి కూడా..**
**-హెూలీ సందర్భంగా గురువారం మార్కెట్లకు సెలవు**



న్యూఢిల్లీ: ఈ వారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ఊగిసలాట నెలకొనే అవకాశాలున్నాయి. మార్కెట్లను ప్రభావితం చేసే అంశాలు దేశవ్యాప్తంగా ఏమి లేకపోవడంతో అంతర్జాతీయంగా జరగనున్న పలు అంశాలు మార్కెట్లకు దిశానిర్దేశం చేయనున్నాయని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వు ఈ వారంలోనే తన పరపతి సమీక్షను ప్రకటించనుండటం, విదేశీ పెట్టుబడులు, క్రూడాయిల్ ధరల శ్రేణిపై మదుపరులు ద ృష్టి సారించనున్నారు. హెూలీ సందర్భంగా గురువారం స్టాక్ మార్కెట్లు సెలవు పాటించనున్నాయి. దీంతో ట్రేడింగ్ నాలుగు రోజులకు పరిమితం కానున్నది. ఈ వారంలో సూచీలు దిద్దుబాటుకు గురయ్యే అవకాశాలు చాలా స్వల్పమని, ముందుకే పయనించనున్నాయని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. ఎఫ్‌పీఐలు భారీగా పెట్టుబడులు పెడుతుండటంతో అభివ ృద్ధి చెందుతున్న మార్కెట్లలో ఒకటైన భారత్‌కు అత్యధికంగా లాభం చేకూరనున్నదన్నారు. విదేశీ నిధులతోపాటు రూపాయి కదలిక, చమురు ధరలు కూడా మార్కెట్లను ప్రభావితం చేసే అంశాలని ఆయన పేర్కొన్నారు.

బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగం నుంచి వచ్చిన దన్నుతో గడిచిన వారంలో సెన్సెక్స్ 1,352.89 పాయింట్లు లేదా 3.68 శాతం బలపడి 38,024.32 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 3.5 శాతం ఎగబాకింది. అంతర్జాతీయ మార్కెట్లను ప్రభావితం చేసే అంశాల్లో ఫెడరల్ రిజర్వు సమావేశం. దీంట్లో వడ్డీరేట్లను పెంచితే ఇతర మార్కెట్లు కుదేలయ్యే అవకాశం ఉంటుంది..ఒకవేళ యథాతథంగా ఉంచితే మాత్రం ఇతర మార్కెట్లు భారీగా లాభపడేందుకు ఆస్కారం ఉన్నది. ఇప్పటికే బ్రెగ్జిట్, ఇంధన ఉత్పత్తిని తగ్గించుకుంటున్నట్లు ఒపెక్ దేశాలు ప్రకటించడంతో దేశీయ మార్కెట్లపై స్వల్పంగా ప్రభావం చూపాయని ఆయన చెప్పారు. కానీ, గడిచిన పదిహేను రోజుల్లో స్టాక్ మార్కెట్లు భారీగా లాభపడ్డాయి. ఇటీవల కాలంలో ఇంతటి స్థాయిలో లాభపడింది లేదు. ఫిబ్రవరి 19 నుంచి ఇప్ప టి వరకు నిఫ్టీ 8 శాతం పెరుగగా, మిడ్‌క్యాప్ షేర్లు 10 శాతం బలపడ్డాయి. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. ఈ ఎన్నికల్లో నరేంద్ర మోదీ నేత ృత్వంలోని ఎన్‌డీఏ పార్టీ మళ్లీ పగ్గాలు చేపట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సర్వేలు వెల్లడిస్తుండటంతో సూచీలు భారీగా పుంజుకున్నాయి.

రూ.1.4 లక్షల కోట్లు పెరిగిన ఎం-క్యాప్

గడిచిన వారంలో టాప్-10 సంస్థల్లో ఎనిమిది కంపెనీల మార్కెట్ విలువ రూ.1,42,643.20 కోట్ల మేర పెరిగింది. వీటిలో అత్యధికంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు లాభపడ్డాయి. ఆశావాద సెంటిమెంట్‌తో పది బ్లూచిప్ సంస్థల్లో ఎనిమిది మార్కెట్ క్యాపిటలైజేషన్ పెరుగడం విశేషం. వీటిలో ఆర్‌ఐఎల్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, కొటక్ మహీంద్రాలు ఉండగా, హెచ్‌యూఎల్, ఐటీసీలు మాత్రం నష్టపోయాయి. ఆర్‌ఐఎల్ మార్కెట్ విలువ మరో రూ.35,500.21 కోట్లు పెరిగి రూ.8,38,355.65 కోట్లకు చేరుకోగా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.33, 729.93 కోట్లు ఎగబాకి రూ.6,12,846.54 కోట్లకు, కొటక్ మహీంద్రా బ్యాంక్ రూ.16, 676.22 కోట్లు బలపడి రూ.2,52,871.75 కోట్లకు చేరుకున్నది. వీటితోపాటు ఐసీఐసీఐ బ్యాంక్ రూ.16,487.42 కోట్లు పెరిగి రూ.2, 54,995.66 కోట్లకు, హెచ్‌డీఎఫ్‌సీ రూ.16, 084.35 కోట్లు ఎగబాకి రూ.3,40,171.21 కోట్లకు చేరింది. ఎస్‌బీఐ ఎం-క్యాప్ విలువ రూ.14,680.99 కోట్లు పెరుగగా, టీసీఎస్ రూ.6,716.77 కోట్లు, ఇన్ఫోసిస్ రూ. 2,772.32 కోట్లు పెరిగాయి. కానీ, ఐటీసీ రూ.1,347.76 కోట్లు కోల్పోగా, హెచ్‌యూఎల్ రూ.508 కోట్లు తగ్గింది.

**కొనసాగుతున్న ఎఫ్‌పీఐల జోష్**
**-మార్చిలో రూ.20,400 కోట్ల పెట్టుబడి**

దేశీయ మార్కెట్లలో కీలక పాత్ర పోషిస్తున్న విదేశీ పెట్టుబడిదారుల జోష్ కొనసాగుతున్నది. ప్రస్తుత నెలలో ఇప్పటి వరకు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు(ఎఫ్‌పీఐ) ఏకంగా రూ.20,400 కోట్ల మేర పెట్టుబడులను దేశీయ ఈక్విటీ, డెబిట్ మార్కెట్లలోకి చొప్పించారు. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న ఆశావాద పరిస్థితులకు తోడు అమెరికా-చైనా దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధంపై సానుకూల పరిస్థితులు నెలకొంటుండటం, అమెరికా ఫెడరల్ రిజర్వు ఈసారి వడ్డీరేట్లను యథాతథంగా ఉంచే అవకాశాలుండటంతో అభివ ృద్ధి చెందుతున్న మార్కెట్లలో సెంటిమెంట్ మెరుగుపడింది. దీంతో ఎఫ్‌పీఐలు భారీ స్థాయిలో నిధులను చొప్పించారు. గడిచిన నెలలో నికరంగా రూ.11,182 కోట్లను ఇన్వెస్ట్‌చేసిన ఎఫ్‌పీఐలు..ఈ నెలలోనూ ఇదే తీరు కొనసాగిస్తున్నారు. తాజాగా స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ వద్ద ఉన్న సమాచారం మేరకు మార్చి 1-15 వరకు ఈక్విటీ మార్కెట్లలోకి రూ.17,919 కోట్ల పెట్టుబడులు పెట్టిన ఎఫ్‌పీఐలు..డెబిట్ మార్కెట్‌లోకి రూ.2,499 కోట్లను చొప్పించారు. ఫెడరల్ రిజర్వు మరోదఫా వడ్డీరేట్లను పెంచబోమని ఇప్పటికే సంకేతాలు ఇవ్వడం, బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగాలకు చెందిన షేర్లు అంచనాలకుమించి బలపడటంతో ఎఫ్‌పీఐలను ఆకట్టుకుంటున్నాయని ఫండ్స్‌ఇండియా హెడ్ విద్యా బాలా తెలిపారు. గడిచిన కొన్ని నెలలుగా ఎఫ్‌పీఐలలో పలు మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఫిబ్రవరి నుంచి మార్చి మధ్యకాలంలో ఎఫ్ఐఐలు రూ.36 వేల కోట్ల మేర పెట్టుబడులు పెట్టారు. 2017లో ఇదేకాలంలో వచ్చిన రూ.44 వేల కోట్ల (ఫిబ్రవరిలో రూ.10,485.18 కోట్లు, మార్చిలో రూ.33,781.93 కోట్లు) తర్వాత ఇదే గరిష్ఠం. కానీ దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు మాత్రం గత నెలలో రూ.565 కో ట్ల అమ్మకాలు జరుపగా, ఈ నెలలో కూడా రూ.8,979 కోట్లు విక్రయించారు.

# ప్రతి పోలింగ్ కేంద్రంలో రెండు రహస్య ఓటింగ్ కంపార్ట్ మెంట్లు

**జిల్లా కలెక్టరు కార్తి కేయ మిశ్రా**



కాకినాడః పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య, బ్యాలెట్ పేపర్ భారీ పరిమాణం దృష్ట్యా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో రెండు రహస్య ఓటింగ్ కంపార్ట్ మెంట్లు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టరు కార్తి కేయ మిశ్రా తెలిపారు.

సోమవారం ఉదయం కలెక్టరేట్ ప్రజావాణి హాలులో తూర్పు పశ్చిమ గోదావరి పట్టభద్రుల నియోజక వర్గ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి కార్తి కేయ మిశ్రా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, ఈ నెల 22వ తేదీ పోలింగ్, 26వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియల నిర్వహణపై వివరించారు. ఈ సందర్భంగా 46 మంది అభ్యర్థులు ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలో ఉన్న నేపద్యంలో బ్యాలెట్ పేపర్ సైజు గణనీయంగా పెరిగిందని తెలియజేస్తూ నమూనా బ్యాలెట్ ను వారి అవగాహన కొరకు చూపారు. బ్యాలెట్ పత్రం సైజు, బరిలో ఉన్న 46 మంది అభ్యర్థులకు ప్రాధాన్యత క్రమంలో ఓటు చేసేందుకు ఒక్కక్క ఓటరుకు పట్టే కనీస సమయం అంశాలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలన్నిటిలో పెద్ద సైజు బ్యాలెట్ బాక్సుతో రెండు ఓటింగ్ కంపార్ట్ మెంట్లు ఏర్పాటు చేయనున్నామని తెలియజేశారు. అలాగే బ్యాలెట్ పత్రాన్ని బాక్సో వేసేందుకు ఏ విధంగా మత పెట్టన్నది ఆయన ప్రదర్శించి అభ్యర్థులకు వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లు ఓటు వే సేపుడు చేయదగిన, చేయకూడని అంశాలను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభ్యర్థులకు వివరించి, వాటిపై ఓటర్లను చైతన్య పరచాలని కోరారు. అలాగే ఓట్లు ఏఏ కారణాల వల్ల చెల్లబాటు కాదని పరిగణిస్తారో ఆయన అభ్యర్థులకు వివరించారు. చెల్లని ఓట్లను అభ్యర్థులు, ఏజెంట్లకు చూపి లెక్కింపులో తొలగించడం జరుగుతుందని, వాటిని నిర్ణయించడంలో రిటర్నింగ్ అధికారిదే అంతిమ నిర్ణయమని తెలియజేశారు. చేయదగినవి: ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో బ్యాలెట్ పత్రంతో పాటు ఓటరుకు ఇచ్చిన ఊదా (వయ లెట్) రంగు స్కెచ్ పెన్ తో మాత్రమే ఓటు వేయాలి, వేరే ఇతర పెన్, పెన్సిల్, బాల్ పాయింట్ పెన్, ఉపయోగించరాదు.

ఓటరు తన మొదటి ప్రాధాన్యత సంఖ్య 1 ని ఎంచుకున్న అభ్యర్థి ఎదురుగా ఉన్న గడిలో వ్రాయడం అత్యంత ఆవశ్యకం, మిగిలిన అభ్యర్థుల ఎంపిక ఓటరు ఇష్టం, అనగా 2,3,4 అంకెల ద్వారా తదుపరి ప్రాధన్యతలను సూచించవచ్చు లేదా వదిలి వేయవచ్చును.

ప్రాధన్యతలను సూచించేందుకు ఓటర్లు అంతర్జాతీయ విధానంలో భారతీయ అంకెలను గానీ రోమన్ అంకెలను గానీ, భారత రాజ్యాంగం ఎనిమిదో షెడ్యూల్లో గుర్తించిన భారతీయ భాషాలలో ఉపయోగించే సంఖ్యలను గానీ వాడాలి. వివిధ రకాల సంఖ్యా విధానాలను కలిపి వాడకూడదు. చేయకూడనివి : ఒకే ప్రాధాన్యత సంఖ్యను ఒక అభ్యర్థి కన్నా ఎక్కవ మందికి సూచించరాదు. బ్యాలెట్ ప్రత్రం పై ఓటరు పేరు గానీ, ఇతర పదాలు, సంతకం లేదా పోడి అక్షరాలు వ్రాయడం, వేలి ముద్ర వేయడం చేయరాదు. ఎంపిక ప్రాధాన్యతలను అం కెలలో 1,2,3 అని సూచించాలి, అక్షరాల్లో ఒకటి, రెండు, మూడు అని వ్రాయకూడదు. అలాగే ఎంపిక ప్రాధాన్యతలను టిక్ లేదా ఎక్స్ మార్కులతో సూచించ రాదు. ఒక అభ్యర్థికి ఒకటి కన్నా ఎక్కవ అంకెలను సూచించరాదు. అభ్యర్థికి ఎదురుగా ఉన్న గడిలో మాత్రమే సంఖ్య వ్రాయాలి, రెండు గదుల మద్య గీతపై వ్రాయరాదు.

కౌంటింగ్ కు 7 టేబుళ్లు: ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను కాకినాడ, రంగరాయ మెడికల్ కళాశాల బాలుర ఎగ్జామినేషన్ లో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ అభ్యర్థులకు తెలియజేశారు. అలాగే కౌంటింగ్ హాలులో టేబుళ్ల ఏర్పాటు, ఆర్ ఓ, అబ్జర్వర్, అభ్యర్థులు, ఏజెంట్ల సిటింగ్ ప్లాన్లను ఆయన వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ విధానంపై అభ్యర్థులు, ఏజెంట్లకు ఈ నెల 25వ తేదీ, 10 గంలకు మరో విడత సమగ్ర అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

అనంతరం అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేసి, వారు తెలిపిన అభ్యంతరాలు, ఫిర్యాదులపై విచారణ చేసి ఎన్నికల కమీషన్ కు సమర్పిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ యం.వి.గోవిందరాజులు, అభ్యర్థులు, వారి ఏజెంట్లు పాల్గొన్నారు.

# మళ్లీ బాబునే ముఖ్యమంత్రిని చేయాలి



చీడికాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడునే మళ్లీ ముఖ్య మంత్రిగా గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విశాఖ అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నరవ పైడిరాజు పేర్కొన్నారు. సోమవారం చోడవరం నియోజకవర్గంలో నాయీ బ్రాహ్మణ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడును గెలిపించి రాష్ట్ర సంక్షేమానికే అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జంప సత్యం, ఎం. శ్రీనుబాబు, జంప సూరిబాబు, కురువాడ రాజు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**బండారు సత్యానందరావు**



రావులపాలెం: గత నాలుగున్నరేళ్ళుగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు జరగాలంటే మన ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని నియోజక వర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం మండల పరిధి పొడగట్లపల్లి, లక్ష్మీపోలవరం గ్రామాల్లో రెండో రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భముగా గ్రామాల్లో ఇంటింటికి వెళ్ళి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్థానికులను కోరారు. టిడిపి పార్టీ పేదల పార్టీ అని, అన్ని వర్గాలను కలుపుకొని అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, రాష్ట్రంలో ప్రతి ఒక్కరి తలసరి ఆదాయం పెంచిన ఘనుడు చంద్రబాబే అని, టిడిపి ప్రభుత్వానికి ఓటు వేసి మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు పొందాలని, రాష్ట్రాభివృద్ధి ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని, ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరుగుతూ చేసిన అభివృద్ధిని వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై లక్ష్మీపోలవరం, పొడగట్లపల్లి, రావులపాడు గ్రామాల దళిత నాయకులు ఆధ్వర్యంలో సుమారు 300 మంది పైగా దళిత యువకులు, వివిధ వర్గాలకు చెందిన నాయకులు టిడిపి పార్టీలో చేరారు. వీరిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి బండారు ఆహ్వానించి అభినందించారు.

# హనుమత్ వాహనంపై ఊరేగిన శ్రీవారు



రావులపాలెం : రావులపాలెం ముసలి రామాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ అలివేలు మంగా పద్మావతి ఆండాళ్ సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ ప్రధాన ఖండవల్లి రాజేశ్వర ప్రసాదాచార్యులు, వాడపల్లి కమలనాద్ ఆచార్యులుల బ్రహ్మత్వంలో స్వామి వార్కి అర్చన, నివేదన, నిత్వోపాసన హెూమం, బలిహరణ తదితర పూజలు, నవగ్రహ హెూమం నిర్వహించి స్వామి వారి ఉత్సవ విగ్రహాలను హనుమత్ వాహనంలో గోవింద మాలదారుల గోవింద నామస్మరణతో మేళతాళాలతో, కోలాటాలు, బాణా సంచా కాల్పులతో స్వామి వార్ని పుర వీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి స్వామి వారిని గజవాహనోత్సవంపై పుర వీధుల్లో వేద మంత్రోచ్చారణ, కోలాటాలు, మేళతాళాలు, డోలు వాయిద్యాలు, బాణా సంచా కాల్పుల నడుమ గోవింద మాలధారుల గోవింద నామస్మరణతో స్వామి వార్ని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పడాల పెద వెంకటరెడ్డి, ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు, గోవింద మాలధారులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## జనసేన అభ్యర్థిగా గవిరెడ్డి సన్యాసినాయుడు



చీడికాడ: మాడుగుల జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గవిరెడ్డి సన్యాసినాయుడును జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించారు. గత 10 సంవత్సరాలుగా జిఎస్ఎన్ సేవా ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గిరిజనులకు ఆర్థిక సహాయమందించారు. క్రీడాకారులకు పలు కిట్‌లను అందజేశారు. హుదూద్ తుపాను బాధితులకు ఆర్థిక సహాయమందించారు. తన సేవా ట్రస్ట్ ద్వారా స్వీయ నిధలు వెచ్చించి మొక్కలు నాటడం, విద్యార్థులకు చదువుకునే నిమిత్తం అనేక బహుమతులు, పుస్తకాలు పంపిణీ తదితర కార్యక్రమాలు చేపట్టారు.

# ఎన్‌టిఆర్ హెల్త్ 'వర్సిటీ మహిళాక్రీడా పోటీలు

## ఆశ్రమ్ మరుయు కామినేనికి సంయుక్తంగా ఓవరల్ ఛాంపియన్‌షిప్



సాగర్‌నగర్ : గీతం దంత వైద్య కళాశాల -ఆస్పత్రి ఆతిద్యంలో గీతం క్రీడా మైధానంలో మార్చి 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరిగిన డాక్టర్ ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం అంతర్‌కళాశాలల మహిళా క్రీడా పోటీలు సోమవారం ముగిశాయి.ఎన్‌టిఆర్ హెల్త్ విశ్వవిద్యాలయం అంతర్‌కలాశాల మహిళా క్రీడాల ఓవర్‌ల్ ఛాంపియన్ షిప్ 2018-2019 ఆశ్రమ్, కామినేని వైద్య కళాశాల సంయుక్త ఛాపియన్ షిప్ కైవసం చేసుకున్నాయి. బహిమతి ప్రధానోత్సవ సభకు గీతం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎమ్.గంగాధర రావు ముఖ్యఅతిధిగా హజరై విజేతలకు ట్రోఫీలను, పతకాలను అందజేశారు. గీతం అస్పత్రి సూపరెండెంట్ ప్రొఫెసర్ పి. శ్యామ్‌ప్రసాద్, దంత వైద్య కళాశాల -ఆస్పత్రి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.గంగాధర ప్రసాద్, డాక్టర్ ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఇ.త్రిమూర్తి, గీతం స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణారావు విజేతలను అభినందించారు.

ఫలితాలు:

వాలీబాల్ మొదిటి విజేత కమ్మం మమతా మెడికల్ కాలేజ్, రెండువ స్థానం ఏలూరు సెంటజోషఫ్ డెంటల్ కాలేజ్ - బాస్కెట్ బాల్ మొదటి విజేత కామినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌స్ నర్కేట్‌పల్లి ,రెండువ స్థానం మమతా మెడికల్ కాలేజ్ కమ్మం - బాల్ బ్యాడ్మింటన్ మొదటి స్థానం ఆశ్రమ్ మెడికల్ కాలేజ్ ఏలూరు, రెండువ స్థానం రంగరాయ మెడికల్ కాలేజ్ కాకినేడ - త్రోబాల్ మొదటి స్థానం సెంట్‌జోషప్ డెంటల్ కాలేజ్ ఏలూరు, రెండువ స్థానం జి.వి.పి. మెడికల్ కాలేజ్ విశాఖపట్నం -టేబుల్ టెన్నిస్ మొదటి స్థానం ఆశ్రమ్ మెడికల్ కాలేజజ్ ఏలూరు, రెండువ స్థానం విష్ణు డెంటల్ కాలేజ్ భీమవరం - చెస్ మొదటి స్థానం గీతం డెంటల్ కాలేజ్ విశాఖపట్నం, రెండువ స్థానం జి.ఎస్.ఎల్. మెడికల్ కాలేజ్ ఏలూరు - బ్యాడ్మింటన్ మొదటి స్థానం గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ వరంగల్, రెండువ స్థానం రంగరాయ మెడికల్ కాలేజ్ కాకినాడ -టెన్నిస్ మొదటి స్థానం కామినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌స్ నర్కేట్‌పల్లి, రెండువ స్థానం గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ శ్రీకాకోళం విజేతలుగా నిలిచారు.

కార్యక్రమంలో గీతం దంత కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై.రవిశంకర్, నిర్వహక కమిటి సభ్యురాలు డాక్టర్ పి.తనూజ తదితరులు పాల్గోన్నారు.

# శారదాపీఠాన్ని దర్శించుకున్న బొత్స దంపతులు

## మహాస్వామి ఆశీస్సులు గైకొని, ప్రత్యేక పూజలు





పెందుర్తిః గద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారిని వై.ఎస్.ఆర్.సి.పి. పార్టీ నాయకులు బొత్స సత్యనారాయణ దంపతులు దర్శించుకొని ఆశీస్సులు గైకొన్నారు. ముందుగా పీఠ ప్రాంగణంలో గల శ్రీ శారదా స్వరూప రాజ శ్యామలా అమ్మవారికి, శ్రీ మేథాదక్షిణామూర్తికి, శ్రీ దాసాంజనేయస్వామివారికి మరియు శ్రీ వల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర పీఠాధిపతి బాలస్వామి కూడా పాల్గొన్నారు.

# పారికర్ మృతి దేశానికే తీరని లోటు

## బిజెపి నగర కార్యాలయంలో సంతాప సభ



విశాఖపట్నంః సోమవారం ఉదయం భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో నగర అధ్యక్షుడు వీ నాగేంద్ర ఆధ్వర్యంలో గోవా ముఖ్యమంత్రి మాజీ రక్షణ మంత్రి శ్రీ మనోహర్ పారికర్ మృతికి సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యు విశాఖపట్నం ఎం.పి. డా. కంభంపాటి హరిబాబు విచ్చేసారు.

ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ మనోహర్ పారికర్ చిన్న వయసు నుండి ఆర్ఎస్ఎస్‌లో క్రియాశీలకంగా పనిచేసారు అని, 1994లో శాసన సభ్యునిగా ఎన్నికయ్యారని, 1999 నుండి ప్రతిపక్ష నాయకుడిగా మరియు సుదీర్ఘ కాలంగా ముఖ్యమంత్రిగా పనిచేసి గోవా అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేసారన్నారు. రక్షణ మంత్రిగా అత్యంత సమర్ధవంతంగా పనిచేశారని, చాల నిరాడంబరంగా ప్రజలలో కలిసిపోయి పనిచేసిన వ్యక్తి మనోహర్ అని అన్నారు. 2014 ఎన్నికల ప్రచారంలో ఐఎఫ్ఆర్ నిర్వహణకు అనేకమార్లు విశాఖ రావడం జరిగింది అని గుర్తు చేసారు. మనోహర్ పారికర్ మృతి కేవలం పార్టీకే కాకుండా ఈ దేశానికే తీరని లోటు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పి.వి. మాధవ్, రాష్ట్ర కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథరాజు, పైడా కృష్ణమోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.వి.ఎస్. ప్రకాష్ రెడ్డి, బి. నరేంద్ర ప్రకాష్, జి.సి. నాయుడు, శివాజీ రాజా బహదూర్, నగర ప్రధాన కార్యదర్శి వీ రవీంద్ర రెడ్డి, జీ దామోదర్ యాదవ్, బిజెవైఎం జాతీయ కార్యవర్గ సభుడు సురేంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రస్తుత రాజకీయ పార్టీల నాయకులకు

# బీసీలంటే చిన్నచూపు

- మన గళం మన బలం.. అదే పార్టీ ప్రచారం
- అందుకే విశాఖ కేంధ్రంగా జనజాగృతి పార్టీని స్థాపించా
- తమ పార్టీలో అన్నివర్గాలతో పాటు పాత్రికేయులకూ సముచిత స్థానం
- జనజాగృతి పార్టీ ఆవిర్భావ కార్యక్రమంలో కొత్తపల్లి గీత



మర్రిపాలెం : ప్రస్తుత రాజకీయ పార్టీల నాయకులు బీసీలపట్ల చిన్నచూపు చూస్తున్నాయని అందుకే విశాఖ కేంధ్రంగా జనజాగృతి పార్టీని స్థాపించడం జరిగిందని జనజాగృతి పార్టీ వ్యవస్థాపకురాలు కోత్తపల్లి గీత పెర్కొన్నారు . ఈమేరకు జీవీఎంసీ అప్పయనగర్ వద్ద ఒక పంక్షన్ హల్‌లో సోమవారం ఉదయం ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించారు . ప్రస్తుత రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ జనజాగృతి పేరిట నూతన పార్టీని స్థాపించినట్లు ప్రకటించారు . ఈసందర్భంగా ఆమే మాట్లడుతూ రానున్న ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలు 25 పార్లమెంట్ స్థానాల్లో బరిలోకి దిగుతున్నామని ,బీసీల పెద్దపీటవేస్తామని అన్నారు . అదేవిధముగా యువతకు ప్రత్యేక ప్రదాన్యత నిచ్చే దిశగా కృషి చేస్తానన్నారు. విశాఖ జిల్లా నుంచే ఎమ్మెల్యే ,ఎంపీ స్థానాలకు పోటీ చేస్తానని వెల్లడించారు. అధికార ప్రతిపక్షపార్టీలకు దీటుగా అభ్యర్థులను ఎంపిక చేశామని వివరించారు .

మన గళం మన బలం అన్న నినాదంతో ప్రజల్లోకి వెళ్తామన్నారు . ప్రస్తుత రాజకీయ పార్టీలైన వైసీపీ ,టీడీపీ నాయకులకు కుల పిచ్చి పట్టుకుందని విమర్శించినా ఆమే వారి వారి కులాలకు ప్రాధాన్యతనిస్తూ టికెట్లు కేటాయించారని ఆరోపించారు . అదేవిదంగా సమాజంలో ఒక్కరిగా వుంటూ నిత్యం ప్రజల సమస్యలపై పోరుబాట సాగిస్తున్న పాత్రికేయుల సేవలను ప్రస్తుత రాజకీయ పార్టీలు గుర్తించకపోవడం విచారం వ్యక్తం చేసిన ఆమే తమ పార్టీలో 7 స్థానాలు పాత్రికేయులకు కేటాయించడం జరిగిందని తెలిపారు .

అదేవిధముగా విశాఖపట్నం ,శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి , కాకినాడ, రాజమండ్రి ,నరసాపురం, విజయవాడ, హిందూపురం ,ఎమ్మెల్యే ,ఎం .పి కి చెందిన స్థానాల్లో పోటి చెయ్యనున్న 45 అభ్యర్థుల జాబితాను ఈసందర్భంగా ఆమే ప్రకటించారు .పూర్తిస్థాయిలో అభ్యర్థులను త్వరలో ప్రకటిస్తామని తెలియజేశారు . అంతకు ముందుగా పార్టీ మేనిఫెస్టో విడుదల చేసిన ఆమే జన జాగృతి పార్టీ యొక్క సిద్ధాంతాలను కార్యకర్తలకు వివరించారు . ఈ కార్యక్రమంలో పార్టీ అభ్యర్థులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# ప్రపంచకప్‌లో టీమిండియా అద్భుతంగా ఆడుతుంది

### టీమిండియా టెస్టు బ్యాట్స్‌మెన్ అజింక్యా రహానే



దిల్లీ: విరాట్‌కోహ్లి నేత ృత్వంలోని టీమిండియా ప్రపంచకప్‌లో బాగా రాణిస్తుందని చెప్పాడు టీమిండియా టెస్టు బ్యాట్స్‌మెన్ అజింక్యా రహానే. ఇప్పటికే టెస్టు జట్టులో ప్రధాన ఆటగాడిగా కొనసాగుతున్న రహానే వన్డేల్లోకి రావడానికి తీవ్రంగానే శ్రమిస్తున్నాడు. అయితే ప్రపంచకప్‌లో నాలుగో ఆటగాడిగా చేరేందుకు అతడి పేరు వినిపిస్తున్న నేపథ్యంలో ఐపీఎల్‌లో ప్రదర్శన కీలకంగా మారింది. ఒకవేళ ఈ సీజన్‌లో రాణిస్తే ప్రపంచకప్ జట్టుతో కలిసి ఇంగ్లాండ్ వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో రహానే ఓ క్రికెట్ ఛానల్‌లో మాట్లాడుతూ.. ఇటీవల టీమిండియా ప్రదర్శన అద్భుతంగా ఉందని, విరాట్‌కోహ్లి సారథ్యంలోని జట్టు బలంగా కనిపిస్తోందని చెప్పాడు. 'ఇటీవల మా ప్రదర్శన చాలా అద్భుతంగా ఉంది. టీమిండియా ప్రస్తుతం బలంగా కనిపిస్తోందని వ్యక్తగతంగా భావిస్తున్నా. ప్రపంచకప్‌లో ప్రతీ మ్యాచ్ జాగ్రత్తగా ఆడాలి. ఐసీసీ టోర్నమెంట్లలో అందరూ అత్యుత్తమంగా ఆడాల్సి ఉంటుంది' అని పేర్కొన్నాడు.

అలాగే ప్రపంచకప్‌లో తన ఫేవరెట్ జట్లుగా న్యూజిలాండ్, వెస్టిండీస్, ఇంగ్లాండ్‌ల పేర్లను వెల్లడించాడు. టీమిండియా కాకుండా వన్డేల్లో ప్రస్తుతం న్యూజిలాండ్ మెరుగ్గా ఉందని, అలాగే వెస్టిండీస్‌ను తక్కువగా అంచనా వేయొద్దని చెప్పాడు. సొంతగడ్డపై ఇంగ్లాండ్‌తో తలపడటం అంత తేలికైన విషయం కాదని రహానే పేర్కొన్నాడు. మే 30 నుంచి ప్రారంభంకానున్న ప్రపంచకప్‌లో ఓవల్ వేదికగా మొదటి మ్యాచ్ ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా మధ్య జరగనుండగా జూన్ 5న దక్షిణాఫ్రికాతో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది.





# అంబానీ, నీరవ్, విజయ్ మాల్యాకు మోదీ చౌకీదార్

బెంగళూరు: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కర్ణాటకలో పర్యటిస్తున్న ఆయన.. ఈ సందర్భంగా కలబురగిలో కాంగ్రెస్ నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. తాను చౌకీదార్ (కాపలాదారుడు)లా పని చేస్తానని ప్రధాని మోదీ చెప్పారు. అయితే, ఆయన ఎవరికి కాపలాదారుడిగా పనిచేస్తున్నారు? అనిల్ అంబానీ, నీరవ్ మోదీ, విజయ్ మాల్యాకు కాపలాదారుడిగా పనిచేస్తున్నారు. కర్ణాటక యువత ఉద్యోగాలు కావాలని ఆయనను అడుగుతున్నారు. కానీ, ఆయన మీకు ఉద్యోగాలు రాకుండా చేశారు. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ద్వారా యుద్ధ విమానాలను తయారు చేయాల్సి ఉంది. ఇదే జరిగితే మీకు ఉద్యోగాలు వచ్చేవి. కానీ, ఇప్పటివరకు యుద్ధ విమానాలు తయారు చేయడంలో అనుభవం లేని వ్యక్తికి ఆ కాపలాదారుడు అవకాశం ఇచ్చారు అని వ్యాఖ్యానించారు. రఫేల్ ఒప్పందంపై సీబీఐ సంచాలకుడు విచారణ చేపట్టాలని అనుకున్నారు.

# ఇంటి దొంగలను పట్టుకోవాలి..

- హంతకులను పట్టుకోవడంలో పోలీసుల వైఫల్యం
- వివేకా హత్య కేసులో అనుమానితుడు పరమేశ్వర్ రెడ్డి

తిరుపతి : సంచలనం సృష్టించిన వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో అనుమానితుడిగా పోలీసులు భావిస్తున్న వివేకానందరెడ్డి సన్నిహితుడు కడప జిల్లా సింహాద్రిపురానికి చెందిన పరమేశ్వర్‌రెడ్డి తిరుపతిలో చికిత్స పొందుతున్నాడు. తిరుపతిలోని సంకల్ప ఆస్పత్రిలో అతను చికిత్స పొందుతున్నట్లు పోలీసులు గుర్తించడంతో ఆచూకీ వెలుగులోకి వచ్చింది.

అనారోగ్యంతో తాను కడప సన్‌షైన్ ఆస్పత్రిలో చేరినట్లు పరమేశ్వరరెడ్డి మీడియాకు తెలిపాడు. సన్‌షైన్ ఆస్పత్రిలో చికిత్స అందించే వైద్యుడు వ్యక్తిగత కారణాలతో తాను మూడు రోజుల పాటు అందుబాటులో ఉండనని కర్నూలుకు వెళ్లాల్సిందిగా తనకు సూచించినట్లు పరమేశ్వరరెడ్డి చెప్పాడు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం తాను కర్నూలు వెళ్లకుండా తిరుపతి వచ్చానన్నాడు. వివేకానందరెడ్డి హత్యతో తనకు ఏ సంబంధం లేదని.. అది ఇంటి దొంగల పనేనని పేర్కొన్నాడు. పోలీసులు తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి తనపై నిందలు వేస్తున్నారని పరమేశ్వర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. మంచం దిగే పరిస్థితి లేని వ్యక్తిపై ఆరోపణలు చేస్తున్నారన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com